# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

12.11.2025
బుధవారం Wednesday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 139

పేజీలు : 8
Pages : 8

వెల రూ.2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం



## ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య



PTI

### ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు

- టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు
- ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి
- సీసీటీవీ పుటేజీల ఆధారంగా కారు గుర్తింపు

దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమ త్తమైంది. దేశంలో హైఅలర్ట్ ప్రకటించింది. ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, జైపూర్ వంటి ప్రధాన నగరాల్లో భద్రతా దళాలు నిఘాను పెంచాయి.

వివరాలు 2, 4వ పేజీలో

- న్యూఢిల్లీ, నవంబర్ 11

## నిందితులను వదలబోం

భూటాన్ పర్యటనలో మోడీ హెచ్చరిక

బాధాతప్ప హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి

02



## నిందితులను కఠినంగా శిక్షస్తాం

- దర్యాప్తు సంస్థలు వేగంగా పనిచేస్తున్నాయి
- కేంద్ర రక్షనమంత్రి రాజ్‌నాత్ సింగ్ వెల్లడి

ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. పేలుడు ఘటనపై భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ చేస్తున్నాయని, నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు.



## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోయిస్టుల మృతి



2

## వరదబాధితులకు 12.99 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

2





## అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- హాజరైన పలువురు నేతలు.. మంత్రులు.. కళాకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

పాడెమోసి ప్రేమ చాటుకున్న సీఎం రేవంత్

2

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

- 47.16 శాతం పోలింగ్ నమోదు
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

వివరాలు 2వ పేజీలో

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సీఎం
- హాజరైన నేతలు, మంత్రులు, కళాకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి





**హైదరాబాద్, నవంబర్ 11:** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా అప్పుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

**భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక**




**న్యూఢిల్లీ, నవంబర్ 11:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

**దర్యాప్తు సంస్థలు వేగంగా పనిచేస్తున్నాయి**

**కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి**



న్యూఢిల్లీ, నవంబర్ 11: ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. పేలుడు ఘటనపై భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ చేస్తున్నాయని, నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ చర్యను శాంతికి భంగం కలిగించే పిరికి ప్రయత్నంగా పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం మీడియా సమావేశంలో రక్షణ శాఖ మంత్రి మాట్లాడారు. 'ఎర్రకోట కారు పేలుడు ఘటనపై దేశంలోని భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయి. దర్యాప్తు వివరాలు త్వరలోనే వెల్లడిస్తాము. నా దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా.. ఎట్టి పరిస్థితుల్లోనూ పేలుడుకు బాధ్యులను వదిలిపెట్టం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో సహా పలు ఏజెన్సీలు దర్యాప్తులో భాగం కానున్నాయి. ఢిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని.. త్వరలో ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దాడికి కారణమైనవారిని వదిలిపెట్టమని.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఇదిలా ఉంటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మంగళవారం కీలక సమావేశం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ భేటీ ప్రారంభమైంది. హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ డీజీపీ, కేంద్ర పాలిత ప్రాంతం ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఢిల్లీ పేలుడిపై ప్రాథమికంగా అందిన సమాచారం, ఉగ్ర సంస్థల ప్రమేయం, భారీ కుట్రపై సమీక్షిస్తున్నారు.

# వరదబాధితులకు రూ.12.99 కోట్లు

**హైదరాబాద్,నవంబర్ 11:** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోయిస్టుల మృతి**

**రాయపూర్,నవంబర్ 11:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ వెల్లడించారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

**సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు ● క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం**

**షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి ● పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు**



**హైదరాబాద్, నవంబర్ 11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మెుత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్‌ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్‌ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్‌ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే హవా

**అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ కాంగ్రెస్‌కే మొగ్గు**

**హైదరాబాద్, నవంబర్ 11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనేదానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి. వివిధ సర్వేల ఆధారంగా అక్కడ కాంగ్రెస్ గెలుపు ఖాయమని తేలిపోయింది. అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ముందంజలో ఉండగా బిఆర్‌ఎస్ రెండోస్థానంలో ఉంది. ఇక బిజెపి అతి తక్కువ ఓట్ల శాతంతో మూడో స్థానంలో ఉంది. చాణక్య స్ట్రాటజీస్ కాంగ్రెస్‌కు 46శాతం, భారత రాష్ట్ర సమితికి 43 శాతం, బిజెపి 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్‌ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది. మొత్తంగా అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ఋుూదక్యం కనిపించింది. దీంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరపున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 12 నవంబర్ 2025 కరీంనగర్ 3

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదిరింపులు




- మహిళా అని కూడా చూడకుండా హేళన
- ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత

**హైదరాబాద్, నవంబర్ 11:** జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు. పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం.. సానుభూతి పొందే ప్రయత్నం

- తిప్పికొట్టిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, నవంబర్ 11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

# నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

- సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు
- నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం



**నల్గొండ,నవంబర్11 :** నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కలగండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి' అని కవిత డిమాండ్ చేశారు.

# ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ఆందోళనకర విషయాలు

ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సేకరణ

పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్ కీలక పాత్ర



**న్యూఢిల్లీ,నవంబర్ 11:** ఢిల్లీ పేలుళ్ల ఘటన తీరుతెన్నులతో దర్యాప్తు సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యావంతులు అతివాదంవైపు మొగ్గు చూపుతున్న వైనంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఫరీదాబాద్ ఉగ్రకుట్ర భగ్నం తరువాత ఢిల్లీ ఎర్రకోట సమీపంలో పేలుళ్లు సంభవించిన విషయం తెలిసిందే. ఇక ఫరీదాబాద్‌లో పలువురు ఉగ్రవాదుల అరెస్టు అనంతరం డా.ఉమర్ అప్రమత్తమై ఢిల్లీలో కారుతో ఆత్మాహుతి దాడికి దిగాడని పోలీసులు భావిస్తున్నారు. ఇక ఫరీదాబాద్ ఉదంతంలో పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్.. ఉగ్రవాదులకు నిధుల సేకరణలో కీలకంగా వ్యవహరించినట్టు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నారు. డా.షాహీన్ సయీద్ యూపీ వాస్తవ్యురాలు. ఆత్మాహుతి దాడి చేసిన ఉగ్రవాది ఉమర్‌కు ఆమె తెలుసని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో కీలక నిందితుడిగా ఉన్న ముజమ్మిల్‌తో ఆమెకు సంబంధం ఉందని కూడా తెలుస్తోంది. భారత మహిళల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు పాక్ ఉగ్ర సంస్థ జైష్‌-ఏ- మహమ్మద్ ప్రయత్నాలతో డా.షాహీన్ అతివాదంవైపు మళ్లినట్టు తెలుస్తోంది. ఇతర మహిళలను తమ కార్యకలాపాల్లో చేర్చుకునేందుకు కూడా ప్రయత్నించినట్టు సమాచారం. తమ ఉగ్ర కార్యకలాపాల కోసం నిందితులు దాదాపు రూ.45 లక్షలు సేకరించినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అంశంలో డా. షాహీన్ కీలకంగా వ్యవహరించింది. డాక్టర్‌గా తనకున్న నేపథ్యం, పరిచయాల మాటున ఆమె నిధుల సమీకరణకు సహకరించింది. సంక్షేమ కార్యక్రమాల మాటున ముజమ్మిల్, ఉమర్, షాహీన్ మధ్య వైద్య సీక్రెట్‌గా సమాచార మార్పిడి జరిగినట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమాల మాటునే వారు నగదు అక్రమ రవాణా కార్యకలాపాలను కప్పిపుచ్చారు. ఇక అల్ ఫలాలా నెట్వర్క్‌తో డా.షాహీన్‌కు ఉన్న సంబంధంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు సంస్థలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.

# నిజామాబాద్ ఆస్పత్రిలో దారుణం

చనిపోయిన మహిళ బంగారం మాయం

**నిజామాబాద్, నవంబర్ 11:** నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో దారుణం జరిగింది. మహిళ డెడ్ బాడీపై బంగారం మాయం చేసిన ఘటన కలకలం రేపింది. బంగారం కనిపించకుండా పోవడంతో చనిపోయిన ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. గంగవ్వ అనే పెద్దావిడ గుండె నొప్పి రావడంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు.మంగళవారం ఉదయం 8 గంటలకు చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఆసుపత్రి సిబ్బంది బంగారం అపహరించారని పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఎవరు ఆ బంగారం దొంగిలించారనే విషయం తెలియలేదు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న 18 గ్రాముల బంగారం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో లొల్లిలొల్లి చేశారు. పోలీసులు ఆసుపత్రికి వచ్చి గంగవ్వ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బంగారం మాయం చేసిందెవరో తేలేదాకా గంగవ్వ డెడ్ బాడీని అక్కడ నుంచి తీసుకెళ్లేది లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు తెగేసి చెప్పారు. ఈ ఘటన నిజామాబాద్ టౌన్‌లో హాట్ టాపిక్ అయింది.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం.. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా



**హైదరాబాద్,నవంబర్ 11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాం తంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# తాగు నీటి సమస్యరాకుండా చర్యలు

అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు




**హైదరాబాద్, నవంబర్ 11 :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంజీర, సింగూరు, గోదావరి పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశిరచిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఊఓఆం కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖఆఅఈ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారి కృపాకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవర కొండ




**హైదరాబాద్, నవంబర్11:** బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ కేసులో నటుడు విజయ్‌దేవరకొండ సీఐడీ సిట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విజయ్ దేవరకొండను గంటకుపైగా సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమిషన్లపై ఆరా తీసినట్టు సమాచారం. విచారణ అనంతరం సీఐడీ కార్యాలయం వెనుకగేటు నుంచి విజయ్ దేవరకొండ వెళ్లిపోయారు. విచారణకు హాజరు కావాలని విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా సీఐడీ సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తెలుగు రాష్టాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

# సందర్శకులకు ఎర్రకోట మూసివేత

**న్యూఢిల్లీ, నవంబర్ 11:** పేలుడు ఘటన నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు సందర్శకులకు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది. కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను కూడా మూసివేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...






సంపాదకీయం

# దేశ ప్రజలారా పారాహుషార్!

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు. ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు.. ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణ హోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు.. తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నా యి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడారో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా.. ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందుకు సాగాలి.

# పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం

- ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు
- టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామా వైద్యుడు



**న్యూఢిల్లీ, నవంబర్ 11:** దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమర్ ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేశాడు. కొన్నాళ్లు.. జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా ఉన్నాడు. అనంతరం ఫరీదాబాద్ లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సోషల్ మీడియా వేదికగా తీవ్రవాద భావజాలానికి గురైన డాక్టర్లలో ఉమర్ కూడా ఒకడు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఉగ్రవాద ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను భద్రతాధికారులు అరెస్టు చేశారు. వారితో ఉమర్‌కు కూడా సంబంధాలు ఉన్నాయని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అరెస్టయిన డా.అదిల్‌కు ఉమర్ సన్నిహితుడు అని, గతంలో వీరిద్దరూ అనంత్‌నాగ్‌లో కలిసి పనిచేసినట్లు కనుగొన్నారు. వారి అరెస్టు నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్..ఈ పేలుడుకు పాల్పడినట్లు నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఇక, తాజా పేలుడు నేపథ్యంలో ఉమ ర్ కుటుంబసభ్యులను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడి సోదరులు జహూర్, ఆషిక్ నబీలను కూడా అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఉమర్ తన తల్లికి ఫోన్ చేసి.. లైబ్రరీలో చదువుకోవడంలో బిజీగా ఉన్నందున తనకు ఫోన్ చేయొద్దని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తన ఫోన్‌ను కూడా స్విచ్ ఆఫ్ చేశాడు. పేలుడుకు కారణమైన కారులో ఓ వ్యక్తి శరీర భాగాలను అధికారులు గుర్తించారు. ఇవి ఉమర్‌వా, కావా అని తెలుసు కునేందుకు అతడి కుటుంసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీ పేలుడులో ఉమర్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. వారు తారిఖ్ అహ్మద్ మాలిక్, ఆమిర్ రషీద్, ఉమర్ రషీద్‌గా గుర్తించారు. ఈ క్రమంలో ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డా.ఉమర్ మహమ్మద్ ముఖచిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 12 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు.. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్ అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టింది. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో 'వైట్ కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం.. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. అతడు భయాలోందనకు గురై ఇలా ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్ ఇంధన ఆయిన్‌ను వినియోగించారు. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూర్ సరిహద్దు నుంజి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి. ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం గం. 3:19ల ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత మూడు గంటల అనంతరం సాయంత్రం గం. 6:30లకు అక్కడి నుంచి బయల్దేరిందని అధికార వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలివెళ్లలేదని పేర్కొన్నాయి. దాడిలో ఉపయోగించిన కారు అనేకసార్లు చేతులు మారిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తొలుత ఆ కారును గురుగ్రామ్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్‌కు అమ్మాడు. ఆ తర్వాత దేవేందర్ దానిని అంబాలా వాసికి విక్రయించాడు. ఆ వ్యక్తి నుంచి అమీర్‌కు, ఆపై తారిఖ్, ఉమర్‌లకు చేతులు మారి పుల్వామాకు చేరింది. అక్కడ అమీర్, తారిఖ్, రశీద్‌ల మధ్య సంబంధాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో అమీర్, తారిఖ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఢిల్లీ పోలీసులు. ఫరీదాబాద్ నుంచి ఇటీవల అనేక మంది వైద్యులు అరెస్ట్ కాగా.. వారు ఉగ్రవాద దాడికి ప్లాన్ చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. వీరిలో అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల(జీఎంసీ) వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ ఒకడు. అతడు.. శ్రీనగర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు వేస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ఈనెల 6న ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో ఓ ఆసుపత్రిలో అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేయగా.. ముజామ్మిల్ షకీల్ అనే మరో వైద్యుడికి ఇందులో సంబంధం ఉన్నట్టు తేలింది. అతణ్ని ఈనెల 10న అరెస్ట్ చేశారు. షకీల్‌ను అరెస్ట్ చేసిన మాడ్యూల్లోనే ఓ మహిళా వైద్యురాలు షహీన్ షాదిద్‌ను అదుపులోకి తీస్కున్నారు. ఆ సమయంలో ఆమె కారులోంచి ఒక ఏకే-47 రైఫిల్, లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేస్కున్నారు.

# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర

భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు



**హైదరాబాద్, నవంబర్ 11:** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓ౹౹ఞా పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మొయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# పేలుడుతో కేంద్రం అప్రమత్తం

విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు

**న్యూఢిల్లీ, నవంబర్ 11:** ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తమైంది. దేశంలో హైఅలర్ట్ ప్రకటించింది. ఢిల్లీ సహా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్, బీహార్ సహా పలు రాష్ట్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, జైపూర్ వంటి ప్రధాన నగరాల్లో భద్రతా దళాలు నిఘాను పెంచాయి. అంతేకాదు దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. 3రోజులపాటూ విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ కొనసాగనుంది. ప్రతి ఒక్క ప్రయాణికుడినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ పార్కింగ్‌పైనా దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం ఆదేశాలతో అన్ని రాష్ట్రాల్లోని అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్-పోర్ట్స్ మాత్రమే కాకుండా బస్టాండ్స్, ప్రభుత్వ కార్యాలయాలూ, రద్దీ ప్రదేశాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఎయిర్‌పోర్ట్స్, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన మార్కెట్లలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు తాజా ఘటనతో లాల్ ఖిలా మెట్రో స్టేషన్ ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. భద్రతా కారణాల దృష్ట్యా లాల్ ఖిలా మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. మరోవైపు దాడి ఘటనపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్, ఎన్‌సీజీ, ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మరోవైపు దేశ సరిహద్దుల్లోనూ హైఅలర్ట్ కొనసాగుతోంది.




# ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి

సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు

**న్యూఢిల్లీ, నవంబర్ 11:** ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే-47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమిర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మిర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీల ద్వారా కారు కదలికలను పోలీసులు గుర్తించారు.



# పిల్లలకు నెబులైజర్స్ వాడవచ్చా?

బిడ్డ ఊపిరి తీసుకునేప్పుడు ఉండే సమస్యని బట్టి ఏ రకమైన మందు ఇవ్వాలనేది వైద్యులు నిర్ణయిస్తారు. ఒకప్పుడు సిరప్‌లు ఇచ్చేవాళ్లు. ఆ మందు శరీరంలోని అన్ని భాగాల్లోకి పోయి ఊపిరితిత్తులకూ పోయేది. అందువల్ల మిగతా భాగాలకు సైడ్ ఎఫెక్ట్స్ ఉండేవి. నెబులైజర్ నేరుగా ఊపిరితిత్తుల్లోకి మందు ఇచ్చే విధానం.

నెబులైజర్స్, ఇన్‌హేలర్స్ గత 30 సంవత్సరాల నుంచి వాడుకలో ఉన్నాయి. ఓ పదిహేనేళ్లుగా చాలా ప్రాచుర్యం పొందాయి. ఊపిరితిత్తుల సమస్యకు ఇవే ప్రధానమైన చికిత్స. నెబులైజర్, ఇన్‌హేలర్‌లలో ఏది ఎప్పుడివ్వాలనేది కూడా సమస్య తీవ్రతను బట్టే వైద్యులు నిర్ణయిస్తారు. బిడ్డకు ఎక్కువ ఇబ్బంది ఉన్నప్పుడు నెబులైజర్ ఇస్తారు. దీనిద్వారా శ్వాస తీసుకున్నప్పుడు ద్రవ రూపంలో ఉన్న మందు నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. పిల్లలకు సమస్య తీవ్రంగా లేనప్పుడు ఇన్‌హేలర్ ఇస్తారు. అయితే వాళ్లు సహకరించరు. అటువంటి పరిస్థితుల్లో నెబులైజర్ ఇవ్వాల్సి వస్తుంది.

కానీ, నెబులైజర్, ఇన్‌హేలర్‌లో రెండిటినీ పోల్చితే.. ఇన్‌హేలర్ సరైన విధానం. ఇందులో ఏరోసోల్





రూపంలో ఉన్న మందు శ్వాస తీసుకున్నప్పుడు నేరుగా ఊపిరితిత్తులలోకి వెళ్తుంది. దీనిని పెద్దవాళ్లు తేలికగా తీసుకోగలుగుతారు. పిల్లలు అలా చేయలేరు. ఆ మందు ఇవ్వడానికి అనుగుణంగా స్పేసర్‌ని ఉపయోగిస్తారు. మాస్క్ పెట్టుకుని స్పేసర్‌లోని మందుని పీల్చుకోగలుగుతారు. ఇలా మందు ఊపిరితిత్తులలోకి వెళ్తుంది.

తీవ్రత ఎక్కువగా లేని సందర్భాల్లో ఇది ఉపయోగపడుతుంది. కానీ, బిడ్డకు ఆక్సిజన్ తక్కువగా అందుతున్న సందర్భంలో హాస్పిటల్‌కి తీసుకుపోవాల్సి ఉంటుంది. అప్పుడు ఆక్సిజన్ ద్వారా నెబులైజేషన్ ఇవ్వాలి. తీవ్రస్థాయిలో లేనప్పుడు ఎయిర్ కంప్రెసర్‌తో ఇంట్లోనే నెబులైజర్ ద్వారా ఇవ్వొచ్చు. మూడు సంవత్సరాలలోపు పిల్లలకు ఇన్‌హేలర్ మాస్క్ ద్వారా, మూడు నుంచి అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు (జబ్బు తీవ్రత, శ్వాస తీసుకునే విధానాన్ని బట్టి) స్పేసర్ ద్వారా ఇవ్వొచ్చు. అయిదు సంవత్సరాలు దాటిన తర్వాత డ్రై పౌడర్ ఇన్‌హేలర్స్ వాడొచ్చు.

నెబులైజర్స్ తరచుగా ఇవ్వాల్సిన అవసరం లేకుండా జబ్బు పోగొట్టేందుకు మందు (ఇన్‌హేలర్ రూపంలో) అవసరమే. ఇన్‌హేలర్ గురించి సమాజానికి అపోహ ఉంది. ఇది వాడటం మొదలుపెడితే జీవితాంతం వాడాలని, ఆస్తమా జబ్బు ఉందనుకుంటారని తల్లిదండ్రులు దీనిని వాడటానికి ఒప్పుకోరు. డాక్టర్లు వివరిస్తేనే అంగీకరిస్తున్నారు. ఇతర మందులు, విధానాల కంటే ఇన్‌హేలర్ ఉపయోగించడం చాలా ఉత్తమం. నెబులైజర్ వాడితే హాని ఉండదు. బిడ్డ ఇబ్బందిని బట్టి ఎలా ఇవ్వాలి? ఎన్నిసార్లు ఇవ్వాలి? అన్నది వైద్యులు చెబుతారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు.

# డైట్‌లో ప్రొటీన్లు చేర్చండి..

మన దేశంలో చాలామంది భోజనాలు పిండి పదార్థాల చుట్టే అల్లుకుని ఉంటాయి. అన్నం, ఇడ్లీలు, దోసెలు, ఊతప్పం, రోటీ వంటి ఆహార పదార్థాలు కడుపు నింపుతాయి. కానీ, మన శరీరానికి కావాల్సిన ప్రొటీన్లను అంతగా అందించలేవు. కండరాల పెరుగుదలలో అవసరమయ్యే స్థూల పోషకాల్లో ప్రొటీన్ అత్యంత కీలకమైంది.

కానీ, చాలామంది తమకు తెలియకుండానే కార్బోహైడ్రేట్లు ఎకువగా, ప్రొటీన్లను చాలా తకువగా తింటున్నారు. కానీ, రోజువారీ ఆహారంలో మాంసం, గుడ్లు, జున్ను, పనీర్, పాలు, పెరుగు లాంటివి తప్పకుండా ఉండాలి. ఈ చిన్న మార్పు మీ భోజనాన్ని సమతుల్యం చేస్తుంది. అప్పుడు మీకు అవసరమైన ప్రొటీన్ సహజంగానే అందుతుంది. అందుకోసం మీ డైట్‌ని ఇలా ప్లాన్ చేసుకోండి.

అల్పాహారం: ప్రతిరోజు ఉదయం నాలుగు ఇడ్లీలు, చట్నీ తీసుకుంటున్నారని అనుకుందాం. దాన్ని రెండు ఇడ్లీలకు పరిమితం చేయండి. చట్నీ పరిమాణం తగ్గించండి. దీనికి ఇప్పుడు రెండు గుడ్లను జోడించండి. లేదంటే ఒక ప్రొటీన్ షేక్‌ను అదనంగా తీసుకోండి.

మధ్యాహ్న భోజనం: మీరు లంచ్ లో రెండు కప్పుల అన్నం, సాంబారు, ఒక కూర తీసుకుంటున్నారని అనుకుందాం. అన్నం ఒక కప్పు తీసుకోండి. అందులోకి కొద్దిగా చికెన్ లేదా పనీర్ కర్రీ యాడ్ చేయండి. లేదా ప్రొటీన్ రిచ్ కూరలు ఉండేలా ప్లాన్ చేయండి.

రాత్రి డిన్నర్‌లో: నాలుగు రోటీలు, ఒక కూర తీసుకునే వారనుకుంటే.. దాన్ని రెండు రోటీలకు పరిమితం చేయండి. ఎగ్ కర్రీ గానీ, టోఫు, కాలె కర్రీలు గానీ తీసుకోండి. మష్రూమ్స్‌లోనూ ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇలా ప్లాన్ చేసుకుంటే.. మీరు తినే ఆహారం మీకు కావాల్సిన శక్తిని ఇస్తుంది.



# తక్షణ స్పందనతో ముప్పు దూరం

**పక్షవాతం అనగానే అందరిలో టెన్షన్ మొదలవుతుంది. కానీ, పెరాలసిస్ గురించి అంతగా పరేషాన్ కావొద్దంటున్నారు వైద్యులు. తక్షణ స్పందనతో 'పెరాలసిస్' ముప్పునుంచి పూర్తి రక్షణ లభిస్తుందని భరోసా ఇస్తున్నారు. పక్షవాతానికి గురైన రోగులకు ఇప్పుడు అధునాతనమైన చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనస్తీషియాతో పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా ఈ థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలుంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడుంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి.**

కానీ, మెదడులో సమస్య వల్ల ఏర్పడే పక్షవాతం లక్షణాలు కాళు చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే పక్షవాతాన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి అవసరమైన చికిత్సకు సిద్ధం కావొచ్చు. కానీ, పక్షవాతం ఉన్నప్పుడు దానికి సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్ చేస్తారు. వీటిలో ఏ రకమైన పక్షవాతం అనేదే కాకుండా, ఎంత నాడీ కణజాలం ప్రభావితం అయ్యిందనే విషయం కూడా తెలుస్తుంది. వీటిద్వారా సమస్యను పూర్తిగా నిర్ధారించి, దానికి అనుగుణమైన చికిత్స తీసుకోవచ్చు.

సాధారణంగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే.. ఇద్దరికి సర్జరీ చేయాల్సి వస్తుంది. శస్త్రచికిత్స అనగానే ఇదేదో పెద్ద కోత పెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కాథెటర్ గుండా స్టంట్ రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగించడమే ఈ సర్జరీ. దీన్ని థ్రాంబెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆస్టిక్ ఫైబర్ కేబుల్‌ను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టంట్ రీవర్‌ను కాథెటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టంట్ రీవర్ గొడుగు లాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి తీసేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటకు లాగేస్తారు. ఇలా రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్తప్రసరణ సాఫీగా కొనసాగుతుంది.

## సర్జరీ.. ఎప్పుడు అవసరం?

రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ పెద్ద రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట్స్‌ను కరిగించాలంటే ఈ థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్‌తోపాటు సర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటల్‌కి వచ్చినా సర్జరీ అవసరం అవుతుంది. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకి కూడా సర్జరీ చేయాల్సి వస్తుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళ్లు, అంతకుముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం. ఇలాంటివాళ్లకు థ్రాంబెక్టమీ సర్జరీ చేయాల్సి వస్తుంది.

సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటల్‌కి రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంబెక్టమీ మరో దారి చూపిస్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు.

ఒకసారి థ్రాంబెక్టమీ చేసిన తరువాత మళ్లీ అవసరమైతే.. ఇలా ఎన్నిసార్లయినా చేయొచ్చు. సర్జరీ తరువాత 5 నుంచి 20 శాతం మందిలో బ్రెయిన్‌లో వాపు రావొచ్చు. వారికి ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు. ఇప్పుడు అందుబాటులో ఉన్న న్యూరో నావిగేషన్, న్యూరో మానిటరింగ్, ఇంట్రా ఆపరేటివ్ 3%ు% ఎంఆర్ఐ వంటి ప్రపంచస్థాయి శస్త్ర చికిత్సా విధానాలతో బ్రెయిన్ స్ట్రోక్‌కు అత్యాధునిక సర్జరీ పరిష్కారాలు కూడా మనకు అందుబాటులోనే ఉన్నాయి. నావిగేషన్ అంటే దారి చూపించడం. ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్‌లో భాగమైన న్యూరో నావిగేషన్ ఉపయోగించే వైద్యులకు మెదడులోకి వెళ్లే మార్గం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాని రోజుల్లో వైద్యులు కేవలం తమ అనుభవాన్ని బట్టి గడ్డ సైజును, భాగాన్ని అంచనా వేసి సర్జరీతో తొలగించేవారు. ఇలా చేయడం వల్ల నాడులు దెబ్బతినవచ్చు. గడ్డ ఎంతో కొంత మెదడులోనే మిగిలిపోతూ ఉండవచ్చు. లేదంటే గడ్డను తొలగించే క్రమంలో నాడులకు నష్టం జరిగి పక్షవాతం కూడా రావొచ్చు. కానీ ఈ కొత్త పద్ధతి ద్వారా ఇటువంటి ఇబ్బందులేమీ ఉండవు.

## పక్షవాతం ఎలా వస్తుంది?

శరీరంలోని కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి.



ఇస్కిమిక్ స్ట్రోక్: మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు ఎడమవైపు మెదడుకి, రెండు కుడివైపు మెదడుకి వెళ్తాయి. ఈ రక్తనాళాల్లో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగకపోవడంతో పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం కేసుల్లో ఇదే కారణం.

హేమరేజిక్ స్ట్రోక్: రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులోని కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు ఇదే కారణం.

## ఎందుకు వస్తుంది?

పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకు ముందైతే 60 ఏండ్లు పైబడిన వారిలో కనిపించేవి. కానీ ఇప్పుడు మూడు పదుల్లోనే కనిపిస్తున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కి అలవాటు పడటం, స్మోకింగ్, మద్యపానంతో రుగ్మతలు కొని తెచ్చుకుంటున్నారు. నేటి యువత డ్రగ్స్‌కు కూడా అలవాటుపడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తరువాత చాలామంది చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నిండా ముప్పయ్యేళ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు.

ఇలాంటి జీవనశైలి సంబంధిత కారణాలతో పాటు జన్యుపరమైన కారణాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడుతాయి. పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలుంటాయి. వీటిలోమొదటి రెండు పొరలు ఓపెన్ అయిపోయి అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు ట్విస్ట్ అయిపోయి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలెక్కువ. ఆ తర్వాత సికిల్ సెల్ అనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి పిల్లల్లో పక్షవాతం రావడానికి కారణమవుతాయి.

## పక్షవాతం వస్తే ఏమవుతుంది?

మెదడులోని నాడీ కణజాలానికి రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు, పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీకణజాలం మన శరీరంలోని ఏ పనిని నిర్వర్తిస్తుందో ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది మరణిస్తే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించి పనిచేసే నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడమో, సరిగా మాట్లాడలేకపోవడమో లాంటి సమస్యలు వస్తాయి. అదే విధంగా ఏ అవయవానికి సంబంధించిన నాడీకణజాలం దెబ్బతింటే ఆ అవయవం చచ్చుబడుతుందన్నమాట.

## చికిత్సతో మెరుగవుతుందా?

పక్షవాతం వచ్చినా నాలుగున్నర గంటలలోపు చికిత్స అందించగలిగితే శరీరం చచ్చుబడకుండా కాపాడవచ్చు. పక్షవాతానికి ఒకప్పుడు ట్రీట్‌మెంట్ లేదు. కానీ ఇప్పుడు అత్యాధునిక చికిత్స అందుబాటులో ఉంది. పక్షవాత లక్షణాలు



కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌కి వెళ్లి ట్రీట్‌మెంట్ మొదలుపెడితే అవకరాలు ఏర్పడకుండా ఉంటాయి. ప్రాణాపాయం తప్పుతుంది. హాస్పిటల్‌కి వెళ్లగానే మొదట సీటీ స్కాన్ చేస్తారు. దీనిలో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా లేక బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది.

రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. దీనివల్ల అప్పటివరకు చచ్చుబడిన భాగాల్లో మెరుగుదల ఉంటుంది. ఈ ఇంజెక్షన్ వల్ల రక్తసరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుంటుంది. దాంతో రక్తసరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీకణాలకు ఆక్సిజన్ అంది, ఇంప్రూవ్ అవుతాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోకపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కులర్ థెరపీ ద్వారా కాథెటర్ పంపి, క్లాట్ తీసేస్తారు. ఇది 6 గంటలలోపు చేయాలి.

కొందరిలో 24 గంటలలోపు కూడా చేయవచ్చు. పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో స్ట్రెంగ్తెనింగ్ వ్యాయామాలు చేయిస్తారు. స్టిఫ్‌నెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు శక్తిని పుంజుకుని, వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయిలోనైనా అందుబాటులో ఉంటే అక్కడే వెంటనే చికిత్స ఇవ్వవచ్చు. వాళ్లు ఇక్కడివరకూ వచ్చే టైం మిగులుతుంది.

## సమయం చాలా కీలకం

నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్తవి ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. స్ట్రోక్ వచ్చినప్పుడు రక్తసరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి 7 బిలియన్ల న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. టైం దాటిపోతున్న కొద్దీ చికిత్స ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజి అయితే ఏ చికిత్సా చేయలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ఎంత తొందరగా హాస్పిటల్‌కి తీసుకొస్తే అంత మంచిది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...



# ఇందిరమ్మ ఇండ్లపై రోజూ సమీక్ష చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలని రాజన్న సిరిసిల్ల ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లాలోని జడ్పీ సీఈవో, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి హౌసింగ్ పీడీతో కలిసి ఇన్‌చార్జి కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు ఉంటే తహసీల్దార్లతో ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడాలని ఆదేశించారు. తమ పరిధిలోని రీచ్ ల నుంచి ఇసుక తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై రోజువారీగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించాలని సూచించారు. హౌసింగ్ పీడీ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తమ మండలాల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతి పరిశీలించాలని ఆదేశించారు. హౌసింగ్, ఇతర అధికారులు తమ పరిధిలో ఇండ్ల ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని, పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని సూచించారు. త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు ప్రోత్సహించాలని ఆదేశించారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

## నివాళులర్పించిన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ



**నేటి సాక్షి, సిరిసిల్ల/తంగళ్లపల్లి:** స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి ఇన్‌చార్జి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే మార్పు సాధ్యం

విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం మంగళవారం ఘనంగా నిర్వహించగా, ఇన్‌చార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఏం చదువుతున్నారు.. తర్వాత ఏం చదువుతారు.. అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పలువురు టీచర్లకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను సన్మానించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాలయంలోని లైబ్రరీలో బుక్స్, దిన పత్రికలు చదవాలని సూచించారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా, మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అబుల్ కలాం జీవితం ఆదర్శనీయం

**నేటి సాక్షి, హత్నూర:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం అందరికీ ఆదర్శనీయమని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ అన్నారు. మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా మెదక్ కలెక్టరేట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోని విద్యాభివృద్ధికి బాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. జర్నలిజం పట్ల అపార అనుభవం ఉన్న ఆయన ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. కేంద్ర విద్యా శాఖా మంత్రిగా పనిచేసి విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇంచార్జి మైనారిటీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఏటీసీతో ఉపాధి అవకాశాలు



**నేటి సాక్షి, తంగళ్లపల్లి:** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)తో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ కేంద్రాన్ని ఆమె మంగళవారం పరిశీలించారు. ఏటీసీలోని సీఎన్‌సీ మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఈఎం కోర్సుల్లో భాగంగా వివిధ యంత్రాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? విద్య బోధన, ప్రాక్టికల్ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం ఎంత విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ ను అడగ్గా, 172 మంది విద్యార్థులకు 166 మంది చదువుతున్నారని ఇన్‌చార్జి కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లారు. అనంతరం వివిధ కోర్సుల ల్యాబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. యువత ఏటీసీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరగతులకు వచ్చే విద్యార్థులు ప్రతి అంశాన్ని లోతుగా తెలుసుకోవాలని, ప్రాక్టికల్‌ను కూడా నిత్యం సాధన చేయాలని సూచించారు. ఈ దశలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగానికి, వృత్తి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నిముషం విలువైనదని, తరగతులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, తహసీల్దార్ జయంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంత్యుత్సవం

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మంగళవారం మైనారిటీ డే, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మైనారిటీ అధికారి ఎంఎస్ భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, విద్యార్థులకు మెడల్స్ అందించారు. అంతకుముందు ఉర్దూ డే సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయులు ఉస్మాన్ షా ఖాన్, రేహనా బేగంను డీఎండబ్ల్యూఓ చేతులమీదుగా సత్కరించారు. అంతకుముందు ఇటీవల రవీంద్రభారతిలో మైనారిటీ మంత్రి అజారుద్దీన్ చేతులమీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న వేములవాడ మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ పీ.లక్ష్మీనారాయణకు డీఎండబ్ల్యూఓతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం డీఎండబ్ల్యూఓను సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ లీడర్స్ అబ్దుల్ రజాక్ మైనారిటీ జిల్లా లీడర్, సాహిద్, షబ్బీర్ మైనార్టీ మీడియా లింక్ లీడర్ పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో 77మందికి జరిమానా



**నేటి సాక్షి, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ మహేశ్ బీగితే ఆదేశాల మేరకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ కృష్ణ తెలిపారు. వీరిని సిరిసిల్ల పట్టణ పోలీసులు మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా మేజిస్ట్రేట్ జయశ్రీ అందరికీ జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. ఇందులో ముగ్గురికి రూ.6వేల చొప్పున, 25మందికి రూ.5వేలు, ఇద్దరికి రూ.1500, 47మందికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. అంతకుముందు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం తాగి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

ప్రతిరోజూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరుగుతుందని, మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ కృష్ణ హెచ్చరించారు. ఎవరూ మద్యం తాగి వాహనాలు నడపొద్దని, పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయన్నారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**నేటి సాక్షి, కథలాపూర్:** లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోశానిపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి (35) అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై పోసానిపేట గ్రామం వైపు వెళ్తుండగా, అదే సమయంలో కోరుట్ల నుంచి అతివేగంగా వస్తున్న లారీ బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జవిడి రఘుపతి రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# 21రోజుకు సామూహిక కార్తీక దీపోత్సవం

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవం కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రం 21వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీపోత్సవంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఉద్యోగుల చేతులమీదుగా వాయనం, పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులతో పాటు స్వామివారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు తక్కనపల్లి రాజేశ్వరరావు, ఎడ్ల శివ సాయి, జూనియర్ అసిస్టెంట్ నరాల రాజు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.



# సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌కు భారత జట్టు ప్రకటన

## బౌలింగ్ కూర్పుపై మేనేజ్‌మెంట్ తర్జనభర్జన




భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభం కానుంది. అయితే, ఈ సిరీస్‌కు ముందు, భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక విషయంలో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్‌కు కేవలం నాలుగు రోజుల ముందు, రిషబ్ పంత్ పునరాగమనం, ధ్రువ్ జురెల్ అద్భుతమైన ప్రదర్శన జట్టు కలయిక విషయంలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్‌లను సందిగ్ధంలో పడేశాయి. రిషబ్ పంత్ తిరిగి రావడం ఇప్పటికే ముందే నిర్ణయించిన విషయం. వైస్ కెప్టెన్‌గా, ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతని స్థానం ఖచ్చితంగా ఉందని భావించారు. అయితే, సమస్య పంత్ కాదు, కానీ ధ్రువ్ జురెల్, అతను అరంగేట్రం చేసినప్పటి నుంచి దాదాపు ప్రతి సందర్భంలోనూ అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. అతని స్థిరమైన ప్రదర్శనలు, ఇండియా ఏ తరపున అతను చేసిన ఇటీవలి సెంచరీతో ఈ ప్లేయర్‌ను విస్మరించడం కష్టతరం చేశాయి. ఇంగ్లాండ్‌లో పంత్ గాయం తర్వాత, జురెల్ జట్టులో స్థానం సంపాదించాడు. అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. అందువల్ల, అతన్ని ఇప్పుడు తొలగిస్తే, అది అతనికి అన్యాయం అవుతుంది. ఎందుకంటే అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి మధ్య కఠినమైన నిర్ణయం తీసుకోవడంలోనే పరిష్కారం ఉందని భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డారు. యువ బ్యాట్స్‌మన్‌ను త్యాగం చేయాల్సిన అవసరం ఉన్నా, జురెల్‌కు భారత జట్టులో చోటు కల్పించాలి అని చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు. "ధృవ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరూ జట్టులో ఉన్నారు. పంత్ వైస్ కెప్టెన్, అతను ఆడాలి. కానీ జురెల్ కూడా ఆడాలని నేను అనుకుంటున్నాను. ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతనికి చోటు కల్పించాలి. "సాయి సుదర్శన్ నంబర్ 3 లో ఆడాలని నేను నమ్ముతున్నాను. మీరు ఇప్పటివరకు నితీష్ కుమార్ రెడ్డికి ముఖ్యమైన బౌలింగ్ పాత్ర ఇవ్వలేదు. కాబట్టి, మీరు అతన్ని వదిలివేసి ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వవచ్చు" అని ఆయన అన్నారు. చోప్రా అభిప్రాయం ఇటీవలి గణాంకాల ఆధారంగా ఉంది. ఈ సీజన్‌లో భారత జట్టు తరపున రెడ్-బాల్ క్రికెట్‌లో ధ్రువ్ జురెల్ బ్యాటింగ్ ప్రదర్శన ఆకట్టుకుంది. అక్టోబర్‌లో వెస్టిండీస్‌పై అతను 125 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికా ఏపై అజేయంగా 132లి పరుగులు చేశాడు. అతని దేశీయ రికార్డు కూడా అద్భుతమైనది.మరోవైపు, నితీష్ కుమార్ రెడ్డి ఏ తప్పు చేయలేదు. కానీ, జట్టు యాజమాన్యం, కెప్టెన్ అతన్ని సరిగ్గా ఉపయోగించుకోలేదు. గత టెస్ట్ సిరీస్‌లో, 21 ఏళ్ల అతను రెండు మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. అది ప్రభావం చూపడానికి సరిపోలేదు. అతని బ్యాటింగ్ కూడా జురెల్‌ను తొలగించాల్సినంత ప్రదర్శనను అందించలేదు.

తొలి టెస్టుకు భారత ప్రాబబుల్ ప్లేయింగ్ 11: శుభ్‌మన్ గిల్ (సి), ధృవ్ జురెల్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (డబ్ల్యుకె) (విసి), కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్.

# డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్ గెలవాలి

**టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్**




వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఫైనల్ చేరాలంటే సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో విజయం సాధించాలని టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ అన్నాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన సౌతాఫ్రికాను ఓడిస్తే డబ్ల్యూటీసీ సైకిల్‌లో అగ్రస్థానంలో నిలువవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈ సైకిల్‌ను టీమిండియా డ్రాతో ప్రారంభించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో గెలుచుకుంది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా 61.5 విన్నింగ్ పర్సంటేజ్‌తో మూడో స్థానంలో కొనసాగుతుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక టాప్-2లో కొనసాగుతున్నాయి.గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా తృటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. అగ్రస్థానంలో నిలిచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా ఫైనల్ చేరాయి. సౌతాఫ్రికా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో నవంబర్ 14 నుంచి రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ప్రారంభం కానుంది. కోల్‌కతా వేదికగా తొలి మ్యాచ్ జరగనుండగా.. ఇరు జట్లు ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. ఈ సిరీస్‌కు ముందు పాకిస్థాన్‌లో పర్యటించిన సౌతాఫ్రికా రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. సౌతాఫ్రికాతో సిరీస్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సిరాజ్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్ ఈ నయా డబ్ల్యూటీసీ సైకిల్‌కు చాలా కీలకం. ప్రత్యేకించి సౌతాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ కాబట్టి ఆ జట్టును ఓడిస్తే ఫైనల్ చేరే అవకాశాలు మెరుగవుతాయి. ఆ జట్టు పాకిస్థాన్‌తో 1-1తో డ్రా చేసుకున్నప్పటికీ.. మా ఫామ్‌పై మాకు నమ్మకం ఉంది. మేం సానుకూల వాతవరణాన్ని సృష్టించాం. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగైన ప్రదర్శన చేశాం. వెస్టిండీస్‌పై సిరీజ్ గెలిచాం. వ్యక్తిగతంగా నేను మంచి లయతో బౌలింగ్ చేస్తున్నాను. దానిని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాను. బలమైన జట్టుతో ఆడుతున్నప్పుడు మెరుగుపర్చుకోవాల్సిన అంశాలు ఏంటో తెలుస్తాయి. ఈ సిరీస్‌లో ఎదురయ్యే సవాళ్ల కోసం నేను ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాను.'అని సిరాజ్ చెప్పుకొచ్చాడు. ఈ సైకిల్‌లో మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ సైకిల్‌లో సిరాజ్ 7 మ్యాచ్‌లు ఆడి 26.54 సగటుతో 33 వికెట్లు పడగొట్టాడు.

# టీమిండియా టీ20 ప్రపంచ కప్‌కు సిద్ధం

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచ కప్‌నకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ పొట్టి ప్రపంచ కప్‌నకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన టీం ఇండియా మరోసారి తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలని భావిస్తోంది. దీని కోసం, రాబోయే 10 మ్యాచ్‌లకు పూర్తిగా సిద్ధమవుతోంది. అంటే, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు స్వదేశంలో 10 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత నేరుగా షార్ట్ వరల్డ్ కప్‌లో పాల్గొంటుంది. షార్ట్ వరల్డ్ కప్‌లో మొత్తం 20 జట్లు పోటీ పడనున్నాయి. ఇందులో భారత జట్టు లీగ్ దశలో 3 మ్యాచ్‌లు ఆడటం ఖాయం. అలాగే, భారత జట్టు తదుపరి దశకు చేరుకుంటే, మరో నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. రాబోయే టీ20 ప్రపంచ కప్ గ్రూప్ ఫార్మాట్‌లో జరగనున్నందున, మొదటి దశలో గ్రూప్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత, సూపర్-10 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నింటికీ ముందు, టీమిండియా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో తలపడుతుంది. అంటే, డిసెంబర్‌లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో 5 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. ఆ తర్వాత, జనవరిలో న్యూజిలాండ్ జట్టుతో భారత్ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్‌ల ద్వారా టీమిండియా టీ20 ప్రపంచ కప్‌కు సిద్ధమవుతుంది. ఈ సన్నాహాలతో భారత జట్టు పొట్టి ప్రపంచ కప్‌నకు సిద్ధం కావాలని యోచిస్తున్నట్లు టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపారు. దీని ప్రకారం, టీ20 ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టు ఆడనున్న టీ20 మ్యాచ్‌ల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

# డిసెంబర్ 17నుండి ఐపీఎల్ మినీవేలం




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మినీ-వేలం తేదీ, వేదిక గురించి కీలక అప్‌డేట్ వెలువడింది. సాధారణంగా డిసెంబర్ నెలలో జరిగే ఈ వేలానికి సంబంధించి, అధికారికంగా తేదీలు ఖరారు కానప్పటికీ, కీలకమైన నివేదికలు వేలం ఎప్పుడు, ఎక్కడ జరగనుందో స్పష్టం చేస్తున్నాయి. ఐపీఎల్ మినీ-వేలం 2026 ను డిసెంబర్ 17 లేదా 18 తేదీల్లో నిర్వహించడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు నివేదిస్తున్నాయి. మెగా-వేలం జరిగిన తర్వాత (2025 సీజన్‌కు మెగా-వేలం జరిగింది), ఆ తరువాతి సీజన్‌కు (2026) సాధారణంగా మినీ-వేలం నిర్వహిస్తారు. ఈ వేలంలో ఫ్రాంచైజీలు తమ పర్స్‌లో మిగిలిన డబ్బుతో పాటు, విడుదల చేసిన ఆటగాళ్ల ఖర్చును జోడించుకుని వేలంలో పాల్గొంటాయి. డిసెంబర్ మధ్యలో ఈ ఈవెంట్‌ను నిర్వహించడం అనేది ప్రతీ ఏటా జరిగే ప్రక్రియలో భాగమే. ఐపీఎల్ వేలం చరిత్రలో ఒక ముఖ్యమైన మార్పుగా, 2026 మినీ-వేలాన్ని దుబాయ్‌లో నిర్వహించడానికి బీసీసీఐ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. గతంలో కూడా ఐపీఎల్ వేలాన్ని ఒకసారి విదేశంలో నిర్వహించారు. దుబాయ్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం కావడంతో, అన్ని ఫ్రాంచైజీల యజమానులు, ముఖ్యంగా విదేశీ యజమానులు, మేనేజ్‌మెంట్ బృందాలు సులభంగా వేలంలో పాల్గొనేందుకు ఇది అనుకూలమైన వేదిక. ఈ ఈవెంట్‌కు మరింత అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఐపీఎల్ వేలాన్ని బెంగళూరు, జైపూర్, కోల్‌కతా, మరియు కొచ్చి వంటి భారతీయ నగరాల్లో నిర్వహించారు. దుబాయ్‌లో వేలాన్ని నిర్వహించడం ఐపీఎల్ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలవనుంది. ఈ తేదీ, వేదికపై తుది నిర్ణయం బీసీసీఐ ద్వారా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. అయితే, సాధారణంగా మీడియా నివేదికలు సరైనవే అవుతుంటాయి. నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ మొదటి వారంలో బీసీసీఐ ఈ వివరాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. జట్లు ఇప్పటికే తమ రిటెన్షన్ జాబితాలను సిద్ధం చేసి, ఏ ఆటగాళ్లను వేలంలోకి పంపించాలో నిర్ణయించుకుంటున్న తరుణంలో, ఈ అప్‌డేట్ ఐపీఎల్ అభిమానులకు ఉత్సాహాన్నిస్తోంది.



# ముంబై ఇండియన్స్‌తో రవీంద్ర జడేజా సీక్రెట్ డీల్..!

ఐపీఎల్‌లో సంజూ శాంసన్, రవీంద్ర జడేజా ప్రస్తుతం మారుమోగిపోతున్నాయి. ట్రేడింగ్‌కు బంధించి చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య చర్చలు జరుగుతుండడంతో ఎవరు ఏ టీమ్‌లోకి వెళతారని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మొదట రవీంద్ర జడేజా కోసం మొదట సీఎస్‌కేను రాజస్థాన్ సంప్రదించగా.. కానీ చర్చలు ఫలించలేదు. అదే సమయంలో సంజూ శాంసన్ కోసం ఢిల్లీ కూడా ప్రయత్నించగా.. ఇవి కూడా విఫలమయ్యాయి. మొత్తానికి ఫైనల్‌గా సంజూ శాంసన్‌ను తీసుకునేందుకు చెన్నై ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. సీఎస్‌కే నుంచి రవీంద్ర జడేజాతోపాటు సామ్ కర్రాన్ లేదా మతిషా పతిరానాను తమకు ఇవ్వాలని రాజస్థాన్ కోరుతోంది. ఈ వారంలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. రవీంద్ర జడేజా ఐపీఎల్‌లో మొదట రాజస్థాన్ రాయల్స్‌తోనే ఎంట్రీ ఇచ్చాడు. 2008 మొదట సీజన్‌లో షేన్ వార్న్ నాయకత్వంలో రాజస్థాన్ ఛాంపియన్‌గా నిలిచిన టీమ్‌లో రవీంద్ర జడేజా సభ్యుడిగా ఉన్నాడు. ఆ తరువాత సీజన్‌లోనూ రాజస్థాన్‌కు ఆడిన జడేజా.. ఆ తరువాత చేసిన ఓ తప్పుతో ఒక సీజన్ నిషేధానికి గురయ్యాడు. 2010లో జడేజా తన ఫ్రాంచైజీ రాజస్థాన్‌కు తెలియజేయకుండా ముంబై ఇండియన్స్‌కు మారడానికి ప్రయత్నించాడు. ముంబై ఫ్రాంచైజీతో చర్చలు జరపడంతో %ఖూా% గవర్నింగ్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఒక సీజన్ మొత్తానికి జడేజాపై వేటు వేసింది. ఆ సమయంలో ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న లలిత్ మోడీ మాట్లాడుతూ.. %ఖూా% గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఆటగాళ్ల మార్గదర్శకాలు చాలా ముఖ్యమైనవి అని.. ప్రతి ఆటగాడు తప్పకుండా పాటించాలని అన్నారు. జడేజా తన ఫ్రాంచైజీకి తెలియకుండా మరో టీమ్‌తో చర్చలు జరపడం నిబంధనలకు విరుద్ధమని.. అందుకే ఏడాది నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. దీంతో రవీంద్ర జడేజాను 2010లో రాజస్థాన్ రాయల్స్ టీమ్ నుంచి విడుదల చేసింది. ఆ తరువాత సీజన్‌లో రీఎంట్రీ ఇచ్చిన జడేజా.. కొచ్చి టస్కర్స్ కేరళ తరపున ఆడాడు. ఆ సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 283 పరుగులు, ఎనిమిది వికెట్లతో మంచి ప్రదర్శన చేశాడు. 2012 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో చేరాడు. ఆ వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో జడేజా ఒకటిగా నిలిచాడు. అప్పటి నుంచి సీఎస్‌కే జడేజా ప్రయాణం కొనసాగుతోంది. 2016, 2017లో రెండు సీజన్లు చెన్నై టీమ్‌పై నిషేధం విధించినప్పుడు.. సురేష్ రైనా నాయకత్వంలో గుజరాత్ లయన్స్ టీమ్‌కు జడేజా ప్రాతినిధ్యం వహించాడు. ఆ తరువాత మళ్లీ సీఎస్‌కే టీమ్‌కు తరుపున ఆడాడు. చెన్నై ఐదు టైటిళ్లు గెలవగా.. మూడు టైటిళ్లను గెలవడంలో జడేజా కీలక పాత్ర పోషించాడు. 2023 ఫైనల్‌లో జడేజా ఇన్నింగ్స్ మరపురానిది. మోహిత్ శర్మ వేసిన చివరి ఓవర్‌లో జడేజా అద్భుతంగా ఆడి టీమ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. 2022 సీజన్‌లో చెన్నైకు టీమ్‌కు కొన్ని మ్యాచ్‌లు కెప్టెన్‌గా వ్యవహరించినా.. సక్సెస్ కాలేకపోవడంతో ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

# ఆర్‌సీబీ ఆ ఇద్దర్నీ వదిలేయాలి

**ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్దమవుతుంది. డిసెంబర్ చివరి వారంలో ఈ మినీ వేలాన్ని నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కసరత్తులు చేస్తోంది. నవంబర్ 15 లోపు పది ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆయా ఫ్రాంచైజీలు వదిలేసే ఆటగాళ్ల గురించి తీవ్ర చర్చ జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఆర్‌సీబీ ఫ్రాంచైజీ గురించి ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2025 ఛాంపియన్‌గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)లో పెద్దగా మార్పులు చేయాల్సిన అవసరం లేదని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. లియామ్ లివింగ్ స్టోన్, రసిఖ్ సలామ్ దార్ వదిలేస్తే జట్టు సెట్ అయిపోతుందని చెప్పాడు.'ఆర్‌సీబీ లియామ్ లివింగ్ స్టోన్, రసిఖ్ సలామ్‌దార్‌ను వదిలేస్తే సరిపోతుంది. మిగతావారిలో ఎవరిని వదులుకోకూడదు. జట్టూ కూర్పు బాగున్నప్పుడు ఆటగాళ్లను వదిలేయాల్సిన అవసరం లేదు. ఈ సారి వారు రికార్డులు బద్దలు కొట్టారు. లివింగ్‌స్టోన్, రసిఖ్ సలామ్‌దార్‌లను తప్పా మిగతా వారిని రిలీజ్ చేయాల్సిన అవసరం లేదు. లివింగ్ స్టోన్‌ను చాలా ధర పెట్టి కొన్నారు. కానీ అతను ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. మిడిలార్డర్‌లో రజత్ పటీదార్‌కు తోడుగా మంచి బ్యాటర్‌ను తీసుకోవాలి. యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, జోష్ హజెల్ వుడ్, రొమారియో షెపెర్డ్, నువాన్ తుషార్‌లతో బౌలింగ్ విభాగం బలంగా ఉంది. బ్యాకప్ ఇండియన్ బౌలర్ కావాలనుకుంటే రసీఖ్‌ను వదిలేయవచ్చు. అతను అద్భుతమైన ఆటగాడే. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ అతను రూ. 6 కోట్ల భారీ ధర పలికాడు. ఆ డబ్బును వేరే ఆటగాడిపై ఖర్చు చేయవచ్చు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మలతో స్పిన్ విభాగం కూడా పటిష్టంగానే ఉంది.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లివింగ్ స్టోన్‌ను రూ. 8.75 కోట్లకు కొనుగోలు చేయగా.. రసీఖ్ సలామ్‌దార్‌ను రూ. 6 కోట్లకు తీసుకుంది. కానీ ఈ ఇద్దరూ తీవ్రంగా నిరాశపర్చారు. ఐపీఎల్ 2025లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ.. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తొలి టైటిల్‌ను ముద్దాడింది. దాంతో అభిమానుల సంబరాలు మిన్నంటాయి. కానీ ఈ విజయోత్సవం చివరకు విషాదంగా మిగిలిపోయింది. 11 మంది అమాయక అభిమానుల ప్రాణాలను తీసింది. మరోవైపు ఆర్‌సీబీ ఫ్రాంచైజీని ఆ జట్టు మేనేజ్‌మెంట్ అమ్మాలనుకుంటుంది. జట్టుకు కొత్త మేనేజ్‌మెంట్ రావడం ఖాయంగా.. రిటైన్ లిస్ట్‌పై ఆసక్తి నెలకొంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..





# డింపుల్ హయతికి కలసి వచ్చేనా ?

సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'గల్ఫ్'మూవీతో నాయికగా తెరంగేట్రమ్ చేసిన డింపుల్ హయతీ ఈ మధ్య కాలంలో తన నటనకంటే వివాదాస్పద అంశాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. 2023లో ఓ పోలీస్ ఆఫీసర్ తో తగవు పడిన విషయంలోనూ, కొద్ది నెలల క్రితం ఇంటి పనమ్మాయి ఇచ్చిన ఫిర్యాదుతోనూ డింపుల్ హయతీ, ఆమె భర్త విక్టర్ డేవిడ్ మీడియాలో కెక్కారు. తెలుగులో రెండేళ్ళ క్రితం గోపీచంద్ 'రామబాణం'సినిమాలో చివరిగా నటించిన డింపుల్ హయతీకి ఆ తర్వాత మరే సినిమాలోనూ ఛాన్స్ దక్కలేదు. అయితే తాజాగా మాస్ మహరాజా రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. డింపుల్ హయతీతో పాటు ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్. విశేషం ఏమంటే ఆషికా రంగనాథ్... రవితేజ సరసన నటించడం ఇదే మొదటిసారి కానీ డింపుల్ హయతీ గతంలో రవితేజతో 'ఖిలాడీ' మూవీలో నటించింది. ఆ సినిమాలో తన గ్లామర్ తో, డాన్స్ తో డింపుల్ ఆడియెన్స్ ను మెప్పించినా... సినిమా మాత్రం కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత వచ్చిన 'రామబాణం' కూడా నిరాశకే గురిచేసింది. దాంతో ఇప్పుడు అమ్మడి ఆశలన్నీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా మీదనే ఉన్నాయి. సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఒక వేళ హిట్ అయితే... డింపుల్ హయతీ మళ్ళీ ట్రాక్ లోకి వచ్చే ఆస్కారం ఉంటుంది. మరికొన్ని అవకాశాలు లభించి, కెరీర్ ఇంకొంతకాలంగా సాఫీగా సాగిపోతోంది. లేకపోతే ఇక కష్టమే. ఎందుకంటే... గడిచిన ఏడెనిమిదేళ్ళలో డింపుల్ తెలుగుతో పాటు తమిళ, హిందీ చిత్రాల్లో నటించింది. బట్ ఎందుకో అక్కడ కూడా తనదైన మార్క్ చూపించలేక పోయింది. సో... 'భక్త మహాశయులకు విజ్ఞప్తి' మూవీ డింపుల్ కెరీర్ కు లిట్మస్ టెస్ట్ అనుకోవాల్సి ఉంటుంది.



# బ్యాడ్ గర్ల్ చూడదగ్గ మూవీ అంటున్న శోభిత

ఇండస్ట్రీలో వివాదాస్పదమైన సినిమాలు చాలానే ఉన్నాయి. బ్యాడ్ గర్ల్ చిత్రంపై అక్కినేని కోడలు శోభితా ప్రశంసలు కురిపించింది. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అక్కినేని కోడలిని అంతగా మెప్పించిన సినిమా ఏది అంటే.. బ్యాడ్ గర్ల్ అంజలి శివరామన్ ప్రధాన పాత్రలో వర్ష భరత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్యాడ్ గర్ల్. వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ నిర్మించిన ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచే వివాదాలను ఎదుర్కొంటుంది. ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అమ్మాయి.. తన యుక్త వయస్సులని లైంగిక కోరికల గురించి చెప్పడం, వాటిని తీర్చుకోవడానికి తహతహలాడడం లాంటివి చూపించడంతో బ్రాహ్మణ సంఘాలు మండిపడ్డాయి. ఈ సినిమాను బ్యాన్ చేయాలనీ డిమాండ్ చేశాయి. ఇక బ్యాడ్ గర్ల్ సినిమా సెప్టెంబర్ లో రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. వివాదం వలన ఎక్కువ పేరు తెచ్చుకోలేకపోయిన ఈ సినిమా ఈ నెల నుంచే జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. సినిమా బావున్నా కూడా వివాదం అవుతుందేమో అన్న భయంతో ఎవరు కూడా ఈ చిప్తం÷–రపై స్పందించలేదు. తాజాగా అక్కినేని కోడలు శోభితా మాత్రం బ్యాడ్ గర్ల్ చిత్రం తనకు బాగా నచ్చిందని పోస్ట్ పెట్టింది.'బ్యాడ్ గర్ల్.. నన్ను నవ్వించింది.. కన్నీళ్లు పెట్టించింది. మంచి సినిమా చూసిన అనుభూతిని అందించింది. అందరూ చూడాల్సిన సినిమా.. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ చిత్రాన్ని నేను సిఫార్సు చేస్తున్నాను. ఇది మనకోసం.. వర్ష భరత్ మరియు అంజలి శివరామన్ ను అభినందించాలి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఒక్కసారిగా ఈ సినిమాపై ఎక్కడలేని హైప్ వచ్చేసింది. మరి అక్కినేని కోడలి పోస్ట్ వలన ఈ సినిమా రాత మారుతుందేమో చూడాలి.



# రష్మిక మూవీ గర్ల్‌ఫ్రెండ్ సక్సెస్ మీట్

## ముఖ్య అతిథిగా వస్తోన్న విజయ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ తర్వాత రష్మిక, విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమవుతూ వస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

# సినిమా ప్రమోషన్‌లో రాజమౌళి స్టైలే వేరు

సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం ఓ ఆర్ట్. అది బాగా తెలిసిన వ్యక్తి రాజమౌళి. ఆయన పబ్లిసిటీ స్ట్రాటజీనే వేరు. ఆయన క్రియేటివ్ ఆలోచనలతో ఆ రీచ్ ఎక్కడికో వెళ్లిపోతుంది. అయితే పబ్లిసిటీలో కూడా రెగ్యులర్‌గా కాకుండా ఆయన కొత్త ఒరవడి తీసుకొస్తారాయన. ప్రస్తుతం మహేష్ బాబుతో చేస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' విషయంలో ఆయన థాట్స్ అన్ని భిన్నంగా ఉన్నాయి. మమూలుగా స్టార్ హీరోల సినిమాలంటే ఎంటైర్ మీడియా అక్కడే ఉంటుంది. ఆయా ఈవెంట్‌లను ఛానళ్లు అన్ని ప్రమోట్ చేస్తాయి. కానీ 15న జరగబోయే గ్లోబ్‌ట్రోట్ ఈవెంట్‌ను జక్కన్న ఎక్స్‌క్లూజివ్‌గా జియో, హాట్‌స్టార్‌కి ఇచ్చేశారు. అలాగే ఈ సినిమా అప్డేట్స్ విషయంలో కూడా కొత్త ఎత్తుగడను ఫాలో అవుతున్నారు. ముందు నుంచీ కూడా ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకుండానే సినిమాకు విపరీతంగా హైప్ తీసుకొచ్చిన రాజమౌళి.. ఇప్పుడు ఏ అప్‌డేట్ లేకుండానే డైరెక్ట్‌గా కంటెంట్ మీడియాకు వదిలేస్తున్నారు. ఇందులో విలన్‌గా నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ అందుకు ఉదాహరణ. ఆ లుక్ వచ్చేవరకు అది వస్తుందన్న సమాచారం కూడా లేదు. సోమవారం 'సంచారి' అనే పాటను విడుదల చేశారు. దీనిపై కూడా ముందస్తు సమాచారం ఏమీ లేదు. డైరెక్ట్ రిలీజ్ చేసేశారు. ఆ పాట వస్తుందని సినిమా సర్కిల్స్‌లోనే చాలా మందికి తెలీదు. ముందుగా పాట యాపిల్ మ్యూజిక్‌లో స్ట్రీమ్ అయింది, తర్వాత యూట్యూబ్‌లో దర్శనమిచ్చింది. కాకపోతే రిలీజ్ అయిన తర్వాత రావాల్సిన రీచ్ ఇప్పటికే వచ్చేసింది. మామూలుగా ఇలాంటి పాట వస్తుందంటే ఫస్ట్ సింగిల్ వస్తుందని, లేదా ఇంకేదో అప్‌డేట్ ఇస్తామని పోస్టర్ రూపంలో ముందుగా సమాచారం ఇస్తారు. ఏ సమయానికి వస్తుందో సమయం కూడా చెబుతారు. ఈ మధ్యన భారీ బ్జడెట్ చిత్రాలన్నీ చేసే పని ఇదే. కానీ రాజమౌళి తీరు చూస్తుంటే ఆ పాత పద్ధతికి స్వస్తి చెప్పినట్లు అర్థమవుతుంది. ఈ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి కొత్త పద్ధతి ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
12 నవంబర్ 2025


# 15 రోజులుగా నర్సింహులపేట ఎంపీడీవో కుర్చీ ఖాళీ...

## ప్రజల ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యం



**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట( భూక్యా రవి నాయక్) నవంబర్ 11 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం గత 15 రోజులుగా అధికారిని లేకుండా ఖాళీగా ఉంది. చార్జ్ తీసుకునే ఇన్‌చార్జి కూడా లేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా ప్రజలు తమ పనుల కోసం కార్యాలయానికి వచ్చినా తిరిగి నిరాశతో వెళ్లిపోతున్నారు. మండలానికి సంబంధించిన పంచాయతీ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ నిలిచిపోయాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపు లేకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి. ఎవ్వరూ స్పందించడం లేదు. ఈ పరిస్థితిపై జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి" అంటూ ప్రజలు వాపోతున్నారు.ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండలంలో చర్చనీయాంశమైంది ం "ఎంపీడీవో కార్యాలయంలో కుర్చీ ఖాళీగా, ప్రజలు అవస్థలు పడుతూ ఉన్నారు" అని గ్రామ-స్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వండి

- **లోక్సభ సభ్యులు ధర్మపురి అరవింద్ కి పి ఆర్ టి యు టి ఎస్ వినతి**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** 2010కి ముందు నియామకం నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత లేనందున గత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరిస్తూ టెట్ నుండి మినహాయింపుస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విన్నవించవలసిందిగా పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి ఉన్న ఉపాధ్యాయులకు మరియు ఐదు సంవత్సరాల లోపల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యా హక్కు చట్టం 2009 తేదీ 23-8-2010 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు.2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఈ మినహాయింపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40,000 మంది ఉపాధ్యాయులు, దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి



- **ఎంపీ ధర్మపురి అరవింద్ ని కోరిన టీయూడబ్ల్యూజే నాయకులు**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అంద చేశారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ ని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారిలు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు. వివిధ కారణాలతో రద్దుచేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి, ఆనంద్, వంశీకృష్ణ, చింత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# పరిశ్రమలు- ఉపాధి కల్పన కార్యక్రమంలో ఎంపీ

- **పరిశ్రమలు- ఉపాధి కల్పన కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :** చిత్తూరు రూరల్ మండలం, వెంకటాపురం వద్ద పరిశ్రమలు- ఉపాధి కల్పన పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన యం ఎస్ ఇ- సిడిపి కి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో విశాఖపట్నం నుంచి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా 5-వెంకటాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు , తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, నగర మేయర్ కుమారి అముద , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత , శాప్ చైర్మన్ రవి నాయుడు , టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ,టిడిపి సీనియర్ నేత చంద్రప్రకాష్ , ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నాను. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని చిత్తూరు రూరల్ మండలం,5-వెంకటాపురంలో పరిశ్రమలు -ఉపాధి కల్పన పేరుతో యం ఎస్ ఇ- సిడిపి ని ప్రారంభించడం అభినందనీయమన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దీని వల్ల చిత్తూరు పార్లమెంటు పరిధిలోని చిత్తూరు రూరల్ మండలంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించినట్లు అయిందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు రూరల్ మండలాన్ని పరిశ్రమల సబ్ తీర్చిదిద్దేందుకు నడుంబిగించడం .., ఆయన చిత్తశుద్ధికి, పాలనా దక్షతకు నిదర్శనంగా నిలుస్తోంది అన్నారు ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సి.యం.కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానిఎంపి అన్నారు

# రిటైర్డ్ టీచర్ పాశం బుచ్చి రెడ్డి కన్నుమూత



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (భూక్యా రవి నాయక్) నవంబర్ 11 :** మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ పాశం బుచ్చి రెడ్డి గారు ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు. ఆయన మరణ వార్త తెలిసి కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మాజీ డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ గారు, నెలకుర్తి నరసింహారెడ్డి, నెలకుర్తి సత్తిరెడ్డి, కసిరెడ్డి లింగారెడ్డి, జంపాల బిక్షం, వెంకట్ రెడ్డి, వీరా రెడ్డి, శేషయ్య, పోసాల శ్రీనివాస్, చందు వినయ్, ముత్యం వెంకటేశ్వర్లు, వీరబోయిన సురేష్, రావుల శ్రీనివాస్, జంపాల వెంకన్న తదితరులు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అందరూ ఆకాంక్షించారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

## జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** మార్కండేయ దేవాలయంలో ఆంజనేయ స్వామి, నాగేంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జీవన్ రెడ్డి.అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు.

# కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా న్యాల పట్ల రాజుఎన్నిక

## తెలంగాణ గీత పనివారల సంఘం



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన న్యాల పట్ల రాజు కరీంనగర్ జిల్లా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన న్యాల పట్ల రాజు ఎన్నికయ్యారు తెలంగాణ గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ బొమ్మ గాని నాగభూషణం తెలిపారు ఈ సందర్భంగా నేలపట్ల రాజు తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కన్వీనర్ బొమ్మ గాని కు కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ కు రాజు కృతజ్ఞతలు తెలిపారు

# మెడికల్ కాలేజ్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీలను జయప్రదం చేయండి

## చంద్రగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డిలి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మెడికల్ కాలేజ్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12 న (నేడు )చంద్రగిరి అసెంబ్లీ నియోజవర్గం లో వైయస్ఆర్ సీపీ చేపట్టిన నిరసన ర్యాలీనీ విజయవంతం చేద్దామని చంద్రగిరి నియోజకవర్గంలోని విద్యార్థి లోకానికి ఆ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేలా జరిగే ఈ ర్యాలీలో విద్యార్థి లోకం అంతా పాల్గొంటుందని ఆయన చెప్పారు.దీన్ని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామన్నారు.అందరి సహకారంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులు ఆందోళనలు,ర్యాలీలతో జాతీయస్థాయిలో చర్చ జరిగి చంద్రబాబు ప్రభుత్వం దిగివస్తుందన్నారు. ఈ పోరాటం లో కలసి వచ్చే విద్యార్థి, యువత,కుల సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు ఇలా అందరినీ కలుపుకొని ముందుకెళ్తాని చెంగల్ రెడ్డి చెప్పారు.సోషల్ మీడియా,డిజిటల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన విద్యార్థు లను కోరారు.అన్ని తరుగుతల వారినీ ఒక్క తాటి పైకి తీసుకోచ్చి ర్యాలీలు విజయవంతం చేయాలన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పురుగుల మందు తాగిన విద్యార్థి ఆస్పత్రికి తరలింపు



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బోయిని సాయికుమార్ పదవ తరగతి చదువుకుంటున్నాడు రోజు లాగానే మంగళవారం నాడు ఉదయం హై స్కూల్ కు రాగ పాఠశాలలో పురుగుల మందు తాగిన విద్యార్థి ఒక్కసారి ఉపాధ్యాయులు షాక్ గురయ్యారు హుటా హుటిన కారులో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది ఘటన స్థలానికి చేరుకొని గన్నేరువరం పోలీసులు విచారణ చేపట్టారు

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 11 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం తిలేరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ మరియు మాజీ సర్పంచ్ రేవంతమ్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి గారు మండల అధ్యక్షులు వీరన్న గారు జంగిడి రవి బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 11 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల్ కర్మానూరు గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల ప్రోగ్రాం లో పాల్గొన్న నారాయణపేట సూర్య మోహన్ రెడ్డి గారు మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు జంగిడి రవి టైసన్ బోయ వెంకటేష్ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ అన్న గారు నర్వ మండల అధ్యక్షులు చెన్నై సాగర్, మరికల్ ఎమ్మార్వో రామకోటి, ఈ ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మార్కెట్ కమిటీల వేలం

**కృష్ణనాయక్,సిహెచ్.యాదయ్య.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 11:** మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వాణిజ్య సముదాయంలోని ఐదు కమర్షియల్ షాపుల వేలంపాట ఈరోజు నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎఎంసీ మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య పర్యవేక్షణలో ఐదు షాపులు ప్రాకతీయంగా ఎన్నుకోబడ్డాయి. ఎంపికైన వారు -షాప్ నం.1 - నరసింహ గౌడ్ ( ఓసి),షాప్నం.2 - లాజర్ ( ఎస్సీ),షాప్ నం.3 - మల్లేష్ (ఓసి),షాప్ నం.4 -గోపాల్ నాయక్ (ఎస్సీ),షాప్ నం.5 - శ్రీకాంత్ ( బీసీ). ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్‌లను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ వేలంపాట ద్వారా నెలవారీగా రూ.53,650 ఆదాయం రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ఆదాయం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో డీ.డి.ఎం.ప్రసాద్ రావు (హైదరాబాద్),ఇబ్రహీంపట్నం సెక్రటరీ సంతోష్ కుమార్,మహేశ్వరం మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోఉగ్రదాడి, పేలుడు ఘటనపై తీవ్ర ఖండన

- ఢిల్లీలోఉగ్రదాడి, పేలుడు ఘటనపై పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ తీవ్ర ఖండన
- ఉగ్రవాదులకు ఘాటైన హెచ్చరిక



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** ఏక వీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఢిల్లీలో జరిగిన అమానుష ఉగ్రదాడి , బాంబు పేలుడు ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, దానిని మానవత్వంపై చేసిన దారుణ దాడిగా పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంతహృదయవిదారకమని, ఆ బాధ కుటుంబ సభ్యులదే కాదు ు మొత్తం దేశానిదని స్వామిజీ ఆవేదన వ్యక్తం చేస్తూఆవేశభరితంగా అన్నారు ఉగ్రవాదం అనేది ధర్మం కాదు ు అది మానవత్వానికి శత్రువు. భయంతో జీవించే జాతి లేదు, ధర్మంతో జీవించే భారత్ ఉంది. అమాయకుల రక్తం చిందించినవారికి దైవ న్యాయం తప్పదనే సంగతి గుర్తుంచుకోండనని హెచ్చరించారు స్వామిజీ ఉగ్రవాదులకు కఠిన హెచ్చరిక జారీ చేస్తూ, "నిర్దోషుల ప్రాణాలను తీసిన దుష్టశక్తులు ఎప్పుడూ శాంతిని పొందవుబీ వారి దారుణం దేవుని న్యాయానికి తప్పించుకోలేరు" అన్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వం మరియు భద్రతా సంస్థలు దృఢ చర్యలు తీసుకొని దేశ భద్రతను కాపాడాలని, అలాగే ప్రతి పౌరుడు శాంతి, ఐక్యత, మరియు జాగ్రత్తతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడిలో మరణించిన వారందరి కుటుంబాలకు స్వామిజీ ఆత్మీయ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దైవ ఆశీస్సులు అందించారు. "రక్తం చిందించేది బలహీనత, రక్షించేది ధర్మం. ఈ భూమిపై భయం కాదు, భక్తి నిలవాలని పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ అన్నారు

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి

- దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
- సమాజంలో జీవన జ్యోతిని వెలిగించాలి- స్త్రీ శక్తిని చాటాలి...
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్



**నేటి సాక్షి :** మగువలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు తోడ్పాటునందిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు చిత్ర పటానికి మహిళలు కలిసి పాలాభిషేకం చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు తవణంపల్లి మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని.., దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, స్త్రీ శక్తిని చాటాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ ఆకాంక్షించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ -వెలుగు..,పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ నేతృత్వంలో.. పూతలపట్టు నియోజకవర్గం,తవణంపల్లిలో నిర్వహించిన తెలుగు మహిళా మార్ట్ లాభాలు ు- బ్యాంకు రుణాల పంపిణీ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అంతకు ముందు కార్యక్ర మానికి విచ్చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన మండలాధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. ముందుగా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మహిళా మణులతో కలిసి పాలాభిషేకం చేశారు ఎంపీ ఎమ్మెల్యేలు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ- వెలుగు.., శ్రీ శక్తి పథకం కింద మంజూరైన రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ది దారులకు అందించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు గ్రామీణాభివృద్ధి సంస్థ -వెలుగు.., ద్వారా అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. స్త్రీలు సమాజంలో జీవన జ్యోతిని వెలిగించి, స్త్రీ శక్తిని చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ -వెలుగు అధికారిణి శ్రీదేవి, కూటమి నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం



**నేటిసాక్షి, నల్లగొండ :** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్ అధ్యక్షతన మంగళవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు, ఘన వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశపు మొదటి విద్యా మంత్రి గానే కాకుండా, ఆధునిక విద్యా వ్యవస్థకు బాటలు వేసిన మహనీయుడని, విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని గుర్తుచేశారు. జాతీయ విద్యా దినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ, విజ్ఞానం మరియు మానవ విలువలకు ప్రాముఖ్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. బట్టు కిరీటం, డా. మునిస్వామి, నర్సింగ్ కోటయ్య, కంబాల పల్లి శివరాణి, సావిత్రి, హబీబ్, జాజుల దినేష్, అంకుస్ తదితర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను మర్రిగడ్డ,లింగంపేట ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేయడం జరిగింది. పదవ తరగతి చదువుతున్న కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్ కుమార్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు , చందుర్తి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు, నేతికుంత బాలరాజు, బాపురెడ్డి వెంకట్ రెడ్డి, కొక్కుల నరేష్, బందెల వెంకటేష్, శ్రీనివాస రావు, కాదాసు రంజిత్, గంగరాజు, లక్ష్మణ్ నాయకులు ఎంజాల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, బందెల వెంకటేష్, చిర్రం తిరుపతి, మేకల జలంధర్ బోరుగాయ తిరుపతి, పెరుక రంజిత్, శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిల్లల, తల్లిదండ్రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
12 నవంబర్ 2025


# అవార్డు అందుకున్న దంత వైద్యురాలు సృజన

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురు అవార్డులు అందుకోగా అందులో జగిత్యాల జిల్లా నుండి ప్రముఖ దంత వైద్యురాలు సి హెచ్. సృజన ఉండగా ఆమెను పలువురు అభినందించారు. హైదరాబాద్ కూ చెందిన ముందడుగు న్యూస్ ఛానెల్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి రాష్ట్రంలో వివిధ రంగాల్లో సేవా చేస్తున్న వారిని గుర్తించగా జగిత్యాల జిల్లాలో వెయ్యికి పైగా ఉచిత దంత వైద్య శిభీరాలు నిర్వహించి మందులు సైతం ఉచితంగా అందించి సామాజిక సేవచేస్తున్న సృజన దంత హాస్పిటల్ వైద్యురాలు సి హెచ్. సృజన కూ అవార్డు అందజేశారు. హైదరాబాద్ లో ప్రముఖుల చేతుల మీదుగా సృజన అవార్డు అందుకున్నారు. డాక్టర్ సృజన అవార్డు అందుకోవడం పట్ల జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుణగరి శ్రీనివాస్, బుగ్గారాం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ చిరంజీవి, ఆముద లింగారెడ్డి, జైపాల్, పాత్రికేయులు నరేందర్ రావు, శ్రీనివాస్ రావు చింత రోజా, బోరగాల్ల లావణ్య,



మహేంద్రనాథ్, నక్క సతీష్, జవ్వాజి శంకర్, లక్ష్మణ్, రమణ,కల్లెడ తిరుపతి,తదితరులు అభినందించారు.

# విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుంది - జిల్లా అదనపు కలెక్టర్



- **జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి చిత్రూ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు

- **కేంద్ర హెూం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు...**
- **జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు,పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ టీం తో ప్రత్యేక తనిఖీలు**



**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మట్లాడు తూ...ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవం తంగా కొనసాగుతాయని అన్నారు. హై అలర్ట్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అనుమా నాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన సందర్భంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్, లేదా 100 నెంబర్ కి కు సమాచారం అందించాలి అని జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణలో తగిన చర్యలు తీసుకుంటుంది," అని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పేట కలెక్టర్.



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 11 :** విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం ఆమె మక్తల్ పట్టణం లోని మహాత్మా జ్యోతిబా పూలె పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమయంలో పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి ( జాతీయ విద్యా దినోత్సవం) వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అజాద్ జయంతి గురించి స్పీచ్ లు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి సిలబస్ ఇప్పటివరకు ఎంత వరకు పూర్తి అయిందని విద్యార్థులను ద్వారా తెలుసుకున్నారు. ఏ సబ్జెక్ట్ చదవడానికి కష్టం అవుతుందని ప్రశ్నించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు తెలపగా అందులో 20 మంది విద్యార్థులు 550 పై మార్కులకు పైగా సాధిస్తామన్నారు. తర్వాత భోజన సదుపాయల పై కలెక్టర్ ఆరా తీశారు. రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తారని లేచాక ఏమి చేస్తారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఫ్యూచర్ ప్లానింగ్ గురించి ఒక్కొక్కరిని అడిగారు. ఏమేమి ఆటలు ఆడతారని ప్రశ్నించారు. స్లిప్ టెస్టులు పెడుతున్నారా? లేదా ? నాన్ వెజ్ తింటున్నారా లేదా అని, మెస్ కమిటీ ఉందా ? ఆ కమిటీ సభ్యులు ముందుగా భోజనం రుచి చూస్తున్నారా అని విద్యార్థులతో ఆరా తీశారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, రుచిని తెలుసుకునేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, వసతి గృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ గీత పని వారల సంఘం జిల్లా కోశాధికారిగా బుర్ర మల్లయ్య



**నేటి సాక్షి గన్నేరువరం, ( గన్నేరువరంబుర్ర అంజయ్య గౌడ్,) :** గన్నేరువరం గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన బుర్ర మల్లయ్య గౌడ్ కరీంనగర్ జిల్లా గీత పనివారల సంఘం కోశాధికారిగా నియమి తులయ్యారు గీత పనివారు రాష్ట్ర కన్వీనర్ బొమ్మ గాని నాగభూషణం ఈ సందర్భంగా బుర్ర మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ తమ ఎన్నిక పట్ల సహకరించిన న్యాల పట్ల రాజు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ గారికి బుర్ర మల్లయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత పుట్టినరోజు వేడుకలు

**ఘనంగా సన్మానం నిరుపేదలకు చెక్కుల పంపిణీ...**



**నేటి సాక్షి,నారాయణపేట,నవంబర్ 11 :** నారాయణపేట జిల్లా ను అభివృద్ధి పరచాలనే తలంపుతో తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో తనను కలిసిన వారందరికీ జిల్లా వాసులకు తన సహాయ సహకారాలు అందిస్తున్న బీదరికం కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంత వాసులకు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో భీష్మరాజ్ ఫౌండేషన్ ను స్థాపించిన డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాదాసి కురువ సంఘం ఆధ్వర్యం లో భీష్మ రాజ్ ఫౌండేషన్ అధినేత రాజకుమార్ రెడ్డికి శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం జిల్లా అధ్యక్షులు సింగారం బసవరాజ్, నాయకులు ఎంకప్ప సిద్దు తిమ్మన్న వెంకటప్ప హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర్ విద్యా భవన్‌లో ఉచిత నేత్ర పరీక్ష శిబిరం




**నేటి సాక్షి,బాపట్ల జిల్లా(బాపట్ల టౌన్ :** అక్షర్ విద్యా భవన్ పాఠశాలలో షణ్ముక నేత్రాలయ సౌజన్యంతో విద్యార్థుల కోసం ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్యులు డా. కార్యంపూడి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో సిబ్బంది రాజేష్, ఇందిర శ్రమతో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. దాదాపు 30 మంది విద్యార్థుల్లో చూపు సమస్యలు గుర్తించి వారికి తగిన సూచనలు అందించారు. ఈ శిబిరానికి సెంటిస్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రాయోజకత్వం వహించింది. సంస్థ ప్రతినిధులు వెంకట నారాయణ, జగదీశ్ పాల్గొని విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా కంపెనీ చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. డా. వెంకటేశ్వర్లు కంటి సంరక్షణ, శుభ్రత, వ్యాయామాల ప్రాధాన్యతపై విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు ఆయనను శాలువా, మొమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నమాల, ఉపాధ్యాయురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కాలేజీ గ్రౌండ్) లో చదువుతున్న ఉనైబా జరీన్ ఇటీవల కథలాపూర్ లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ అండర్-14 ఖో- ఖో లో మంచి ప్రదర్శన కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని ప్రధాన ఉపాధ్యాయులు నల్ల భూమయ్య తెలిపారు. విద్యార్థిని ఎంపికపై పిడి మహిపాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



బుధవారం
12 నవంబర్ 2025


# ఘనంగా యూనియన్ బ్యాంక్ ఫౌండేషన్ దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** యూనియన్ బ్యాంక్ కర్లపాలెం శాఖ లో 107వ ఫౌండేషన్ దినోత్సవ వేడుకలు మంగళవారం మేనేజర్ కె. మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానస మాట్లాడుతూ 1973 వ సంవత్సరం లో కర్లపాలెం లో యూనియన్ బ్యాంక్ స్థాపించామని, దాదాపు 30000 వేల మంది ఖాతాదారులతో,300 కోట్ల వ్యాపారం కొనసాగుతుంది అన్నారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ మాధురి, ఎమ్ డి అండ్ సీఈఓ ఆశిష్ పాండే,ఖాతాదారులకు ఫౌండేషన్ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1919 లో 4బ్రాంచ్ లతో ప్రారంభించి నేటికి దాదాపు 8621 బ్రాంచ్ లు ,8910 ఏ టి ఎమ్ ల తో దేశం మొత్తం విస్తరించి ఉన్నాయి అన్నారు. చిన్న వృత్తి, వ్యవసాయ దారులకు, చేతి వృత్తుల వారికి, స్వయం సహాయక సంఘాల కు,చిన్న ,పెద్ద పరిశ్రమలకు మొదలైన అనేక రంగాల వాటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సాయం అందిస్తూ దేశ ఆర్థిక,సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు.ప్రస్తుత ఎమ్ డి ,సీఈఓ ఆశిష్ పాండే వివిధ రంగాల లో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. సిబ్బంది కృషి తోనే బ్యాంక్ నేడు ఇంత స్థాయి కి చేరుకుంది అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘము అధ్యక్షులు గుండ్రెడ్డి శివ, డిప్యూటీ మేనేజర్ స్రవంతి ,సిబ్బంది శ్రీనివాసరావు, భాను అనీషా,సందీప్, జగదీష్ కుమార్, మహేష్, గోపి, జనకమహారాజ్, ప్రసాద్, జ్యోతి,బ్యాంక్ మిత్రాలు,తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ మెథడిస్ట్ జాతర సందర్భంగా ప్రత్యేక బందోబస్త్

**జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి,**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా, ధారూర్ మండల పరిధిలో నవంబర్ 11 నుండి 16వ తేదీ వరకు జరగనున్న ప్రసిద్ధ మేథడిస్ట్ జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘురాములు, ధరూర్ ఎస్ఐతో సహా సబ్ డివిజన్ అధికారులతో జాతర నిర్వాహకులతో కలసి ఆయన జాతర ప్రాంగణాన్ని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉ ండే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముగ్గురు డీస్పీ లు 8 మంది ఇన్స్పెక్టర్లు,30 మంది ఎస్ఐ లు, 350 మంది పోలీస్ సిబ్బంది తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యంగా, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతర పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ శాఖ అధికారులతో అదనపు సిబ్బందిని, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపిపారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో కలసి పని చెయాలనీ, జాతరకు వచ్చే భక్తులు అప్రమత్తం గా ఉంటూ, పోలీస్ అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# గంజాయి ముఠా అరెస్ట్ -నిందితులను అరెస్టు చేసిన పోలీసులు




- 1.4 కేజీ బరువు కలిగిన గంజాయి ప్యాకెట్లు, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం
- విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో భాగంగా మిర్యాలగూడ శివారులోగల అగ్రి గోల్డ్ వెంచర్ లో గంజాయి తాగుటకు గంజాయి తెచ్చుకున్నారన్న నమ్మదగిన సమాచారము మేరకు మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్సై సైదిరెడ్డికి నమ్మదగిన సమాచారం రాగా, మంగళవారం వారి సిబ్బందితో వెంచర్ ను చేరుకునే సమయానికి ఆరుగురు యువకులు గంజాయిని కలిగి వున్న కవర్ తో వుండగా పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుబడిచేసి వివరాలు తెలుసుకుని విచారించి, వారి వద్ద నుంచి ఒక నలుపు పోలితినే కవర్ లో ఉన్న 1.4 కేజీ బరువు కలిగిన గంజాయి ప్యాకెట ను ఒక సెల్ ఫోన్ ను స్వాధీన పరుచుకున్నట్లు డిఎస్పీ రాజశేఖర్ రాజు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిందితులు షేక్ అఫ్రోజ్, ననావత్ అశోక్, మహమ్మద్ నసీరుద్దీన్ బాబా, షేక్ హైమద్, వల్లవాయి నవీన్, మల్లెబోయిన రాకేష్, మారి లు స్నేహితులు. వీరు సాయిరాం ద్వారా గంజాయి త్రాగడం అలవాటు అయ్యిందని, వీరంతా కలిసి గంజాయి త్రాగేవాళ్ళు,ఎప్పటిలానే ఈ ఆరుగురము కలిసి ఒక్కొక్కరు రూ.1200 వేసుకొని రూ.7200లతో సాయిరామ్ దగ్గర సుమారు 1.4 కేజీ గంజాయి ప్యాకెట్ ను అద్దంకి-నార్కట్పల్లి హై వే వద్ద వై జక్షన్ వద్ద కొనుగోలుచేసి, యథావిధిగా అపుడప్పుడు గంజాయి పంచుకొని తాగేవారు. మిర్యాలగూడ పట్టణ శివార్లలో గల అగ్రిగోల్డ్ వెంచర్ లోకి వెళ్లి అందులో పంచుకొనే క్రమములో పోలీస్ వారుపట్టుబడిచేసినారని తెలిపారు. మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, ఎస్ డిపిఓ పర్యవేక్షణలో ఇట్టి కేసు ను చేదించడం లో ప్రతేక ప్రతిభ కనపరిచిన వన్ టౌన్ సిఐ నాగభూషణ రావు, ఎస్సై సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుల్స్ నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, వీరబాబు, నర్సింహా, భీమనపల్లి ప్రసాద్, శివాజీ, హోం గార్డ్ సాయి, గిరి, అనిల్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు.

# సమాజంలో మార్పు తెచ్చేది విద్యే

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

- ఆ దిశగా టిడిపి పనిచేస్తోంది
- తెలుగుదేశం హయాంలోనే మారుమూల ప్రాంతాల అభివృద్ధి
- అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పలమనేరు :** సమాజంలో మార్పు తెచ్చేది విద్యేనని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలు తమ పిల్లలను బాగా చదివించాలని వారు దొడ్డిపల్లి ఎస్టీ కాలనీ ప్రజలకు సూచించారు. పలమనేరు మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ, దొడ్డిపల్లి ఎస్టీ కాలనీలో రోప్స్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనులకు బియ్యం, నిత్యావసరాలు, సైకిళ్ళు పంపిణీ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అంతకు ముందు దొడ్డిపల్లి ఎస్టీ కాలనీకి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రోప్స్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లను వారు ప్రారంభించారు. అదేవిధంగా పలువురు విద్యార్థినీలకు సైకిల్స్ పంపిణి మరియు 50 పేద కుటుంబాలకు రేషన్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కాలనీ వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. మారుమూల అటవీ ప్రాంతంలోని కాలనిలో సిసి రోడ్లు విద్యుత్ , ఇతర సౌకర్యాలు ఉండడం చాలా ఆనందంగా ఉందని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే, హరిజన గిరిజన ప్రాంతాల అభివృద్ధి జరిగిందన్నారు. దొడ్డిపల్లి ఎస్టి కాలనీకి సౌకర్యాలు ఉన్నప్పటికీ చప్పిడిపల్లి నుంచి కాలనీ వరకు రోడ్డును త్వరలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మారుమూల ప్రాంతాలలోని పేదలను గుర్తించి వారికి సాయం అందిస్తున్న రూప్స్ స్వచ్చంద సంస్థను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిర్వాహకులకు వారు సుచించారు.ఈ కార్యక్రమంలో ద్రవిడ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ దొరస్వామి నాయుడు, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, పలమనేరు సింగిల్ విండో చైర్మన్లు వెంకట మునిరెడ్డి, పెద్దబ్బా పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, ధనుంజయ రెడ్డి, వెంకటరత్నం, సెల్వరాజ్, గిరిబాబు అమర్నాథ్ రెడ్డి గిరిబాబు అమర్నాథ్ రెడ్డి, మంజులమ్మ,మంజులమ్మలతో పాటు రోప్స్ నిర్వాహకులు ధన శేఖర్, సిబ్బంది పౌల్ రాజ్, రమణమ్మ, సుభాషిని, అరవింద్ నిరంజన్ అరవింద్,నిరంజన్,గీత దీప, తదితరులున్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 11:** స్వాతంత్ర సమరయోధుడు భారతావని మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అధ్యాపకులు విద్యార్థులకు ఆ మహనీయుని చరిత్రను గురించి వివరించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జయ ప్రకాష్ ప్రసంగిస్తూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాలు దేశ విద్యా ప్రగతికి సేవలు గుర్తు చేస్తూ దేశ ప్రగతికి నాణ్యమైన విద్య విలువలతో కూడిన విద్య అవసరమని తెలియజేశారని అన్నారు అనంతరం ఆయన జీవిత చరిత్రను వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# మాల మహానాడు మహాసభలను జయప్రదం చేద్దాం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 11 :** మాల మహానాడు రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దామని ఆ సంఘ మండలాధ్యక్షుడు కొత్తపల్లి మనీ పిలుపునిచ్చారు ఈనెల 16న మదనపల్లి లో జరిగే మహాసభలకు ప్రతి ఒక్క దళిత బిడ్డ హాజరు కావాలన్నారు ఈ మేరకు పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపామని జనరల్ సెక్రటరీ నక్కా సురేష్ ఉపాధ్యక్షులు రెడ్డి ప్రసాద్ కూరపర్తి ఈశ్వర్ యూత్ అధ్యక్షుడు వాటర్ వాష్ మని గుట్టా రెడ్డి శేఖర్ సొరకాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వడ్లను పరిశీలించిన మరికల్ తాసిల్దార్



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 11 :** నారాయణపేట జిల్లాలోని, మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామ స్టేజి వద్ద మంగళవారం నాడు మరికల్ మండల తాసిల్దార్ రామకోటి ఆధ్వర్యంలో వడ్లను పరిశీలించారు. తాసిల్దార్ వెంట ఆర్ ఐ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ గీత రచయిత, డా.అందెశ్రీ " అకాల మరణానికి సంతాపం



**నేటి సాక్షి : కేటి దొడ్డి , (కొండాపురం) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ లో, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, స్కూల్ ఇన్చార్జ్ శంకర్, గ్రామ యువకులు, గాజుల కృష్ణ రెడ్డి, ఆధ్వర్యంలో అందెశ్రీ గారి మరణం పట్ల మౌనం పాటించి సంతాపం తెలిపారుఈ సందర్భంగా గాజుల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో, కవి, గాయకుడు,తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరనిలోటు అని గాజుల కృష్ణ రెడ్డి అన్నారు.ఉద్యమ కాలంలో అందెశ్రీ తో తెలంగాణకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.దివంగత అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొండాపురం గ్రామ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు, ప్రార్థించారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

## అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**నేటి సాక్షి వికారాబాద్ :** స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయ మని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందా రన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా



ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మంగీ లాల్, ఎ ఓ పరహీన ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన..

## అవగాహన కల్పిస్తున్న చందుర్తి ఎస్ఐ జిల్లాల రమేష్




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండల కేంద్రంలోని లింగంపేట గ్రామంలో మంగళవారం చందుర్తి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతిదీ సెల్ ఫోన్ తో మన బ్యాంక్ ఖాతా, పాన్ కార్డు, ఆధార్ కార్డులకు సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ లింక్ అవసరం ఉంటుందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నెరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు, లింకులు పంపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. పూర్తిగా సైబర్ నేరాల పట్ల తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్ చేసి ఓటీపీ, పిన్ నెంబర్, బ్యాంకు ఖాతా, తదితర వివరాలు కోరితే ఇవ్వవద్దన్నారు. ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో గాని సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 100 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్సై జయ రమేష్ పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా 4వ మహాసభ జనరల్ బాడీ సమావేశం

## ఆర్ మహిపాల్ అధ్యక్షతన...

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా సిఐటియు కార్యాలయంలో సిఐటియు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాలో ఉన్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కార్మికులు కర్షకులు ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున పోరాడాలని చెప్పి పిలుపునిచ్చారు. సిఐటియు నూతన వికారాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పి రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ జిల్లా కోశాధికారి బి చంద్రయ్య జిల్లా ఉపాధ్యక్షులు మైపాల్ , నర్సమ్మ. సహాయ కార్యదర్శి మంగమ్మ ,శరణప్ప18 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు కాంట్రాక్టు ఏఎన్ఎంలు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, భవన నిర్మాణం రంగం,హాస్టల్ వర్కర్స్, ఎలక్ట్రిసిటీ,ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి



- **పీ. వెంకటేశ్వర్లు సిపిఐఎంఎల్**
- **మద్దతు ధర 2400/- ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేయాలి:**
- **పి.వెంకటేశ్వర్లు(సిపిఐఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి)**

**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 11 :** మంగళవారం నాడు సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ అఖిలభారత కిసాన్ మహాసభ బృందం మొక్కజొన్న రైతులను కలిసి ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న పంటను నంద్యాల జిల్లాలో విస్తారంగా పండించారని అనేక తుఫాన్ వల్ల రైతుల పంట దిగుబడి తగ్గిందని ఎకరాకు కనీసం 15 కింటాలు కూడా దిగుబడి రావడం లేదని రైతు ఎకరాకు పెట్టుబడి 30 నుండి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంట నష్టపోవడం జరిగిందన్నారు. తీరా చూస్తే పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. దీనికి తోడు. ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పు తెచ్చి పంటను పండించిన మార్కెట్లో అమ్మేసరికి ప్రభుత్వం మార్కెట్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారస్తులు, దళారులు కుమ్మక్కై 1700/- ,1600/- రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని దీనివలన రైతు క్వింటాలుకు 600 రూపాయలు నష్టపోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు రైతులు నష్టపోతున్న చూసే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే మొక్కజొన్న రైతులు 60% పైనే పంట కోత కోశారని మరి కొద్ది రోజుల్లోనే పంట పూర్తయ్య పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పెంచినటువంటి ధర దళారులకు వ్యాపారస్తులకు దక్కే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గత ప్రభుత్వం కంటే మా ప్రభుత్వం రైతుల పక్షాన ఉంది అని గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేదికలపైన గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. అందువలన తక్షణమే మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రాలు అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 40 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని, రైతులకు.రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు టి.నరసింహులు, వేల్పుల.ఏసన్న, శ్రీరాములు, రుద్రవరం గ్రామ రైతులు గొల్ల సురేష్. ఎస్.సద్దాం, నబిరసూల్, అల్లా ప్రకాష్, మహేష్, మన్సూర్, రాజు, శాలు భాష తదితరులు పాల్గొన్నారు.

# చినబాబుకు అభినందనలు వెల్లువ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్గా (మురళీమోహన్) చినబాబు నియమతులైన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన స్వగృహంలో డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి తో పాటు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, అభిమానులు చినబాబును కలిసి పుష్పగుచ్ఛాలను అందించి దుస్సాలవలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు జీవనోపాధి మార్గాలను కల్పించడానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీ అధికారంలోకి వచ్చిన కొంత కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీనాథరెడ్డి, మధు, సురేష్, కోటపాటి హరినాయుడు, జిత్తు, ప్రకాష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 11 :** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా,ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 17న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవుల రామరావు పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో కూసుమంచి మండల కన్వీనర్ కొమ్ము ప్రభాకర్ రావు, కో-కన్వీనర్ ఇరుగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఎంజేఎఫ్ పాలేరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు పాలేరు డివిజన్ నుండి అత్యధిక సంఖ్యలో ఎంజెఎఫ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి పోలేపొంగు నాగరాజు, ముదిగొండ మండల ఎంజేఎఫ్ నాయకులు నూకల రమణ,తిరుమలాయపాలెం ఎంజేఎఫ్ నాయకులు పోలేపొంగు వెంకన్న,నవిల బాబు, ఖమ్మం రూరల్ ఎంజేఎఫ్ నాయకులు వెలుతురు వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశక్తిపీఠంలో వైభవంగా శ్రీకాళ భైరవ హెూమం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** రాయలచెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో మంగళవారం వైభవంగా శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఏడవ రోజు 11,116 మాషచక్ర ములతో నాగ దోష, కాలసర్ప దోష నివారణ, సంతాన సిద్ధిని కలిగించే శ్రీ నాగ భైరవ హెూమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేసారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రాథమిక సహకార సంఘం దామరచర్ల ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ ఫామ్ సాగుపై మండలంలోని గ్రామ పంచాయితీ లో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రుషేంద్ర మణి, సంబంధిత అధికారులు పార్వతి, అజ్మీర, రామేశ్వర్ సాయి, గోవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో మనం ముందుకెళ్లాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నేటిసాక్షి, నల్లగొండ :** భారత స్వాతంత్ర సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో మనం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ కు రెడ్డి సేవారత్న జాతీయ అవార్డు

**రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక....**



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ : నవంబర్ 11 :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం క క మ్మెట గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సేవరత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. గ్రామ సర్పంచ్ గా, గ్రామంలో అనేక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకున్నారు. కాగా డిసెంబర్ నెలలో తిరుపతిలో జరిగే ఆల్ ఆలిండియా బహుజన రైట్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో సేవారత్న జాతీయ అవార్డు అందుకుంటారు.

# అందే శ్రీ అంత్యక్రియల్లో పాల్గొన్న బిజెపి నాయకుడు రావుల శేషగిరి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి తెలంగాణ ఉద్యమాన్ని తన పాటలతో ఉర్రుతలూగించిన తెలంగాణ గేయ రచయిత కవి డాక్టర్ అందే శ్రీ అంత్యక్రియలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# పర్చూరును తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా ప్రకటించండి

- కొండంత వేదన...రైతాంగాన్ని ఆదుకోండి
- పతి రైతుకు న్యాయం చేయాలి
- వరద కు శాశ్వత పరిష్కారం చూపాలి
- కేంద్ర బృందానికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ
- ఎమ్మెల్యే లేఖను అందించిన మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** మొంథా తుపాను ప్రభావంతో పర్చూరు నియోజకవర్గం తీవ్రమైన వరద విపత్తును ఎదుర్కొని వ్యవసాయం, వాగులు%-%కాలువలు, రహదారులు సహా అన్ని రంగాలు భారీ నష్టాన్ని చవి చూశాయని, కోట్లాది రూపాయల నష్టాన్ని పూడ్చేందుకు భారీగా సాయం అందించి, ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ IMCT వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పి.పౌసుమి బసు, మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్ లతో పాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ లకు లేఖను మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు తిరుమల శెట్టి శ్రీహరి, షేక్ శంషుద్దీన్, కారుమంచి కృష్ణ, కోడూరి శేష బ్రహ్మాచారి, నాయకులు కొల్లా శ్రీనివాసరావు, హుస్సేన్, చౌదరి, వాసు లు అందజేశారు.సమగ్ర నివేదిక అందజేస్తూ, నియోజకవర్గాన్ని 'తీవ్ర వరద ప్రభావిత ప్రాంతం'గా గుర్తించి ప్రత్యేక పునరుద్ధరణ నిధులు కేటాయించాలని కోరారు. పర్చూరు ప్రాంతం పూర్తిగా వ్యవసాయ ఆధారితమై ఉండటం వల్ల తుపాను ప్రభావం నేరుగా రైతుల జీవనోపాధిపై పడిందని ఎమ్మెల్యే వివరించారు.

### వేలాది ఎకరాల్లో పంటల నష్టం- అన్నదాతలపై తీవ్ర భారము

తుఫాను ప్రభావంతో వరి, పత్తి, మినుము, మిర్చి వంటి ప్రధాన పంటలు వరదలు ముంచెత్తాయి. వేల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి.రైతుల వద్ద నిల్వ ఉన్న నల్ల బర్లీ పొగాకు మండెలు వరద నీటిలో మునిగి దెబ్బతిన్నాయి. తక్షణమే ఈ పంటలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేసిన రైతులు ఒక్కసారిగా తీవ్ర ఆర్థిక సందిగ్ధంలోకి వెళ్లారు. ఈ నష్టం నుంచి బయటపడేందుకు 100% పంట నష్టపరిహారం ప్రకటించకపోతే రైతుల పరిస్థితి మరింత దిగజారుతుంది" అని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

### ప్రవాహం లేక పంట భూములు సముద్రాలా

గత ఐదేళ్లు కాలువల ఆధునికరణకు నోచుకోకపోవడంతో వాగులు,కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రధానంగా సాకి వాగు, పర్చూరు వాగు, నక్కల వాగు, కప్పల వాగు, తొండి వాగు,ఆలేరు, అప్పేరు, రొంపేరు వంటి కీలక వరద కాలువలు పూడికతో, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి.నీరు ప్రవహించేందుకు అవకాశం లేకపోవడంతో వాగులలో నీరు పంటభూముల్లోకి చేరాయి.పలు చోట్ల కట్టలు తెగిపోవడం, గండ్లు పడటం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

### కొమ్మమూరుపై వందకు పైగా గండ్లు...

తుపాను సమయంలో కృష్ణా వెస్ట్రన్ డెల్టా (కొమ్మమూరు) కాలువ ఒత్తిడిని తట్టుకోలేక వందకు పైగా ప్రదేశాల్లో గండ్లు పడ్డాయి. పరిసర గ్రామాలు ఒక్కసారిగా వరద నీటిలో చిక్కుకున్నాయి. కొమ్మమూరు కాలువ పునరుద్ధరణకు ప్రత్యేక ఆధునికరణ ప్యాకేజీ ఇవ్వాలని ఎమ్మెల్యే కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోతుకట్ల సమీపంలోని సాకి వాగు, అలాగే కారంచేడు వద్ద ఉన్న KWD అండర్ టన్నెల్లు బ్రిటిష్ కాలం నాటి నిర్మాణాలు అప్పటి నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించినవి కావడం ప్రస్తుతం పెరిగిన వర్షపాతం, వరద నీటి ప్రవాహం వెళ్లేందుకు అనువుగా లేక పోవడంతో వరద,పొలాలు, రోడ్లపై ప్రవహించింది.వీటి పరిధిలో కొత్త అండర్ టన్నెల్స్ నిర్మించాలని కోరారు.హైవేలో కల్వర్టులు లేకపోవడంతో గ్రామాలు ముంచెత్తాయి ఇటీవల నిర్మించిన పిడుగురాళ్ల – ఓడరేవు జాతీయ రహదారిలో వరద నీటికి కాలువ లేకపోవడంతో తీవ్ర అడ్డంకిగా మారిందని ఎమ్మెల్యే ఏలూరి లేఖలో పేర్కొన్నారు. రహదారి పొడవునా వరద కాలువ పలు చోట్ల కల్వర్టులు లేకపోవడంతో నీరు నిలిచిపోయిందన్నారు.దీంతో పర్చూరు, కారంచేడు పరిధిలోని పలు గ్రామాలు మొత్తం వరద నీటిలో మునిగిపోయాయి

### కేంద్రం అత్యవసర నిధులు విడుదల చేయాలి: ఏలూరి విజ్ఞప్తి

పర్చూరును తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా ప్రకటించాలి,రైతులకు 100% పంట నష్టపరిహారం ఇవ్వాలి,వాగులు, వరద కాలువలు, అత్యవసర పునరుద్ధరణ చేపట్టాలి,కొమ్మమూరు కెనాల్‌కు ప్రత్యేక ఆధునికరణ ప్యాకేజీ ఇవ్వాలి, పోతుకట్ల–సాకి వాగు, కారంచేడు KWD పరిధిలో కొత్త అండర్ టన్నెల్స్ నిర్మించాలి, హైవేతోపాటు గ్రామీణ రహదారుల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలి.ఈ విపత్తు తీవ్రతను పట్టించుకుంటే పర్చూరు నియోజకవర్గం పూర్తి స్థాయిలో వరద ప్రభావితంగా మారిపోయింది. రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. కట్టలు, వాగులు, కాలువలు, రహదారులు, అన్నీ దెబ్బతిన్నాయి. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న కష్టాల్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# అక్రమ రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాలి



- జిల్లా లో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా లో అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగితే కటిన చర్యలు తీసుకుంటామని, అనుమతి లేని వాహనాలను తప్పని సరిగా సీజ్ చేయాలనీ సంబందిత అధికారులను ఆదేశించారు.మంగళవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇర్రిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో తనిఖీ లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఎ డి మైన్స్ సత్యనారాయణ , అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ , ఇరిగేషన్ ఇ ఇ అశోక్ , గ్రౌండ్ వాటర్ రవి ,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు గళమెత్తిన జగద్గిరిగుట్ట వాసులు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 11 :** గంజాయిలేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగదీగుట్ట అన్ని బస్తిల గంజాయిలేని సమాజం నిర్మిద్దామని జగద్గిరిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో జగదీగుట్ట అన్ని బస్తిల కమిటీల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై గంజాయి కి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తి కమిటీల నాయకులు ముక్తకంఠంతో జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో గంజాయి నిర్మూలన కోసం కలిసి పనిచేద్దామని, జగద్గిరిగుట్టలో గంజాయి అమ్మలనుకునే వారికి, సేవించాలనుకునే వారికి జగద్గిరిగుట్టలో కిరాయిలకు ఇవ్వద్దని, ఒకసారి గంజాయి కేసులో పట్టుబడితే జగద్గిరిగుట్ట నుండి బహిష్కరించాలని, అన్ని బస్తీలలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి బస్తీ ప్రజలను చైతన్యవంతం చేయాలని నేడు జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్టలో మానవహారాన్ని వేలాది మందితో ఏర్పాటు చేయాలని ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో గంజాయి రహిత సమాజం నిర్మించడం కోసం ప్రజలంతా ఏకం కావాలని గంజాయి వ్యతిరేక కమిటీ నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులను ప్రవీణ్ ఆహ్వానించగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన సీనియర్ నాయకుడు యేసు రత్నంమండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శిలు హరినాథ్, రాములు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు గణేష్, యువజన నాయకులు సాయి పంతుల, పవన్ రెడ్డి, జనసేన సతీష్, బిజెపిహనుమంతు చారి, రాజు యాదవ్, ప్రజానాట్యమండలి బాబు,ఏఐటీయూసీ శ్రీనివాస్, దుర్గయ్య, సదానంద, శ్రీనివాస్ నగర్ ఖయ్యూం,సీనియర్ జర్నలిస్ట్ తొండ వెంకట్, లెనిన్ నగర్ సదానందం, వనం రాజు, జీవి శ్రీనివాస్,రవీందర్ గౌడ్, మైసమ్మ నగర్ బసప్ప, రవి, రవీందర్ రెడ్డి బ్రహ్మానంద చారి,కృష్ణ గుడ్ మార్నింగ్ మురళి, సూరారం కాలనీ అధ్యక్షుడు సందీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణి, విశ్వబ్రాహ్మణ సంఘం మనోహర్ చారి, దిన బందు కాలనీ ప్రవీణ్, అంజయ్య నగర్ వెంకటేష్, హెల్పింగ్ హాట్స్ హెల్పింగ్ హార్ట్స్ విజయ్, రాజు ఇమామ్ నరసింహ సామిల్ నరసింహారెడ్డి శ్రీనివాస్ సుంకిరెడ్డి అన్ని బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
12 నవంబర్ 2025


# రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలు నిలిపితే జరిమానాలు

## బాపట్ల పట్టణ సిఐ రాంబాబు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణ ప్రధాన రహదారులలో రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలు నిలిపితే జరిమానాలు తప్పవని బాపట్ల పట్టణ సిఐ రాంబాబు అన్నారు. బాపట్ల పట్టణంలో మంగళవారం పట్టణ సిఐ రాంబాబు ,ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి ప్రధాన రహదారుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో ప్రధాన రహదారులలో రోడ్లను ఆక్రమించి వాహనాలు నిలపరాదని అట్లు నిలిపిన వాహనాలకు జరిమానా విధించబడుతుందని సీఐ అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అదేవిధంగా పట్టణంలో అతివేగంగా వాహనాలు నడుపుకుంటూ వెళ్లరాదని యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా రోడ్లపై నిలిపిన వాహనాలకు సీఐ జరిమానా విధించామని అన్నారు. ఎస్ఐ విజయ్ కుమార్, మరియు సిబ్బంది సీఐతో ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్



- ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేటిసాక్షి, నల్లగొండ :** మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఘనంగా ప్రారంభించారు. జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14, 19 పోటీలను నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ఉల్లాసానిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ, క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ చాటుకోవాలనీ చెప్పారు. ఇప్పటినుంచి బాలికల, బాలుర పాఠశాలను నిత్యం తనిఖీలు చేస్తామన్నారు. తెలుగువారికి క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తారని, వివిఎస్ లక్ష్మణ్, క్యాబినెట్ మంత్రి అజారుద్దీన్, ఐపీఎల్ 6 కొట్టిన క్రీడాకారుడు షెమిద్దీన్ లాంటి క్రీడ ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దిగజాల కృషి క్రమశిక్షణ పట్టుదల యువతకు ఆదర్శమని క్రీడలతో మానసిక ధైర్యం పెరుగుతాయన్నారు. కవాతు చేసిన విద్యార్థులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాకారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

- లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొండా సుజాత, ఎరగాంధండ్ల వంశీ, రెడ్డి సత్యనారాయణ, నీరుడు ఓంప్రకాష్, మర్గం శంకర్, కొట్టె సులోచన గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ కౌన్సిలర్ బైరి శివకుమార్ గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బాలప్ప, యాం సాగర్, ఉలిపి శ్యామ్, అరుణ్ కుమార్, రఘు గౌడ్, సంపత్, కృష్ణ, కృష్ణమ నాయుడు, కృష్ణారెడ్డి, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఒక ఆపద్బాంధవుడు రవి



- కార్మికులకు ఒక ఆపద్బాంధవుడుగ ఉంటూ నిత్యం కార్మికులకు న్యాయం చేస్తున్న
- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 11 :** సనత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో " విద్యా బిలియన్ ఎల్.ఎల్.పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" హైదరాబాద్ కంపెనీ లో సాయిరాం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు,కంపెనీ యజమాన్యం ఎం కారణం లేకుండా వెంకట సాయి రామ్ నీ కావాలని కంపెనీలో నుంచి తీసివేయడం జరిగింది... వెంకట సాయి రామ్ అనే కార్మికుడు కి 15 రోజుల వేతనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం 58,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా వెంకట సాయిరాం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు వెంకట సాయి రామ్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "విద్య బిలియన్ ఎల్ ఎల్ పి ఇండస్ట్రియల్ ఎస్టేట్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన 15 రోజుల వేత్తనం, అలాగే ఒక్క నెల నోటీస్ పేమెంట్ మొత్తం కలిపి 58,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు వెంకట సాయి రామ్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# అయిలాపూర్'లో యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ యువకుడు మంగళవారం ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు.

**అయిలాపూర్లో కలకలం :** స్థానికుల సమాచారం మేరకు, ఐలాపూర్ గ్రామానికి చెందిన కుడుములు ప్రశాంత్ (33) గత రెండేళ్లుగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో వైద్యం చేయించుకుంటున్నాడు. మంగళవారం రోజు అతని తల్లిదండ్రులు భీంగల్ వెళ్ళగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రశాంత్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా సమాచారం అందుకున్న వెంటనే కోరుట్ల ఎస్ఐ చిరంజీవి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నాకాబందితో వాహనాలు తనిఖీ

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు-ఎస్సై ప్రవీణ్ కుమార్...



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ఈ మధ్య ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ట్ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కేంద్రంలోని సాయి మణికంఠ పాఠశాల సమీపంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ అదనపు బలగాలతో మంగళవారం నాకబంది నిర్వహించి వాహనాలను క్షుణంగా తనిఖీలు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందస్తు చర్యలలో భాగంగా నాకాబంది నిర్వహించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై ఎం ఏ జలిల్, కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, సతీష్, రాజు రామగుండం క్యూ ఆర్ టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోసానిపేట శివారులో రోడ్డు ప్రమాదం

## లారీ ఢీకొని-అక్కడికక్కడే యువకుడు దుర్మరణం



**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామ శివారులో మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు ఒకరు దుర్మరణం పాలయ్యాడు. లారీ ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఘటన స్థలంలోనే మృతిచెందాడు. కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి (35) తాండ్రియాల గ్రామంలోని ఓ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ నింపుకుని తన బైక్‌పై స్వగ్రామం వైపు బయలుదేరాడు. ఓ లారీ, పోసానిపేట శివారులో అతను వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రఘుపతి రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆరోపిస్తున్నారు. మృతుడు రఘుపతి రెడ్డి వివాహితుడు. ఆయనకు భార్య, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. చిన్న వయస్సులోనే కుటుంబానికి అండగా నిలిచిన రఘుపతి మరణం కుటుంబ సభ్యులను, బంధువులను మానసికంగా కుంగదీసింది. రోధనలతో పోసానిపేట గ్రామం శోకసంద్రంగా మారింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే దిశ, కథలాపూర్ ఎస్ఐ నవీన్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కథలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, లారీ డ్రైవర్‌పై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
బుధవారం
12 నవంబర్ 2025

# ఇప్పపెల్లి వద్ద అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

**గ్యాస్ లారీని తప్పించబోయి కలవర్టుపైకి దూసుకెళ్లిన బస్సు**

**డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు క్షేమం**




**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామ శివారులో మంగళవారం ఉదయం పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కలవర్టుపైకి దూసుకుపోయిన ఘటనలో ప్రయాణికులందరూ క్షేమంగా బయటపడ్డారు. గ్యాస్ లారీని తప్పించబోయి అదుపు తప్పిన బస్సు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కోరుట్ల డిపోకు చెందిన టీ.ఎస్.21 టీ.5162 నంబరు గల ఆర్టీసీ బస్సు వేములవాడ నుండి కోరుట్ల వైపు వస్తుండగా, ఎదురుగా వస్తున్న ఇండియన్ గ్యాస్ సిలిండర్ల లారీని తప్పించబోయిన డ్రైవర్ బస్సును కుడివైపు తిప్పడంతో అది కలవర్టుపైకి ఎగిరిపోయింది. డ్రైవర్ అప్రమత్తతతో బస్సు పెద్దగా దెబ్బతినకుండానే నిలిచిపోయిందని పోలీసులు తెలిపారు. ప్రయాణికులందరూ క్షేమం.! బస్సు అదుపుతప్పినా, ప్రయాణికుల్లో ఎవరూ గాయపడకపోవడం ఊరట కలిగించింది. కొంతమంది ప్రయాణికులు స్వల్పంగా భయంతో దిగిపోయారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బస్సు నుండి అందరినీ సురక్షితంగా బయటకు తీసిన తరువాత, పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. పెద్ద ప్రమాదం తప్పడంతో ఊపిరిపీల్చుకున్న ప్రయాణికులు.

**బస్సు ప్రమాదాలపై ఆందోళన**

ఇటీవలి కాలంలో జిల్లాలో ఆర్టీసీ బస్సులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని, రోడ్లపై సిగ్నల్ వ్యవస్థలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం లోడుతో వెళ్తున్న వ్యాన్ బోల్తా

**కాలువలో పడి తడిసిన ధాన్యం బస్తాలు**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మండలం యూసఫ్ నగర్%-%అయిలాపూర్ గ్రామాల మధ్య మంగళవారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తృటిలో పెద్ద విషాదాన్ని తప్పించింది. ధాన్యం లోడుతో వెళ్తున్న ఐచర్ వ్యాను అదుపుతప్పి కాలువలో బోల్తా పడింది.

**తృటిలో తప్పిన ప్రమాదం-తడిసిన ధాన్యం బస్తాలు**

స్థానికుల సమాచారం మేరకు, ధాన్య బస్తాలతో నిండిన ఐచర్ వ్యాను నియంత్రణ కోల్పోయి రహదారి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు డ్రైవర్ సమయానికి బయటపడటంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదంతో వ్యానులోని బస్తాలు కాలువలో పడిపోవడంతో ధాన్యం తడిసిపోయింది. స్థానికులు అక్కడికి చేరుకొని రోడ్డు మీదకు బస్తాలను తరలించారు. వ్యాను రహదారిపైకి తీయడానికి క్రేన్‌ను ఉపయోగించారు. సమాచారం అందుకున్న కోరుట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. డ్రైవర్ వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్న మంగళవారం గ్రామంలో ఉచిత ఆరోగ్యం వైద్య శిబిరం

- **చిన్న మంగళవారం గ్రామంలో ఉచిత ఆరోగ్యం వైద్య శిబిరం నిర్వహించిన అవిశపేట ఆంజనేయులు గౌడ్**



**నేటి సాక్షి ప్రతినిధి మొయినాబాద్ న్యూస్ నవంబర్ 11 :** మొయినాబాద్ మండలం చిన్నమంగళారం గ్రామంలో అవిశిపేట ఆంజనేయులు గౌడ్ మరియు AIG హాస్పిటల్స్ IIPH-H వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో లివర్ స్కానింగ్, రక్త పరీక్షలు మరియు బిపి & షుగర్ టెస్ట్ చేసి మందులు ఉచితంగా అందించారు. ఆరోగ్య శిబిరంలో ఈరోజు సుమారు 100 మంది వరకు కాలేయ స్కానింగ్ చేయించుకున్నారు. ఈ ఆరోగ్య శిబిరం లో ఒక్కొక్కరికి సుమారు 5000-6000 రూపాయల విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి .ఆంజనేయులు గౌడ్ .రాములు .గోపాల్ రెడ్డి .బిక్షపతి గౌడ్ .శ్రీకాంత్ రెడ్డి .మోహన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి AV రెడ్డి N.నారాయణ .నర్సింగ్ రావు.రాములు .రాజు .వెంకటేష్ .శెంకర్ .నరేష్ .రవి బాలరాజ్.రమేష్ .వెంకటేష్ గౌడ్ .గోపాల్ .రాజు సెక్రటరీ శ్రీలత రెడ్డి మరియూ గ్రామ నాయకులు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# జగిత్యాల జిల్లా రైస్ మిల్లుల్లో గోల్‌మాల్!




- **బ్యాంక్ గ్యారెంటీలు లేకుండానే కోట్ల విలువైన వడ్ల కేటాయింపులు**
- **GO No.27ను తుంగలో తొక్కిన పౌరసరఫరాల శాఖ అధికారులు**
- **నిబంధనల ఉల్లంఘనపై ఉన్నత స్థాయి విచారణ కోరిన రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో రైస్ మిల్లర్లకు ప్రభుత్వం జారీ చేసిన GO No.27 ప్రకారం బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించిన వారికి మాత్రమే వడ్ల కేటాయింపులు చేయాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, పౌరసరఫరాల శాఖ అధికారులు నిబంధనలను పక్కనబెట్టి, కోట్ల రూపాయల విలువైన వడ్లను బ్యాంక్ గ్యారెంటీలేకుండానే కేటాయించారని రైతు సంఘ రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్ ఆరోపించారు.

**నిబంధనలను ధిక్కరించిన అధికారులు**

రైస్ మిల్లుల టన్నేజీ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించిన మిల్లులకే వడ్ల కేటాయింపులు చేయాలనిGO No.27లో స్పష్టం చేశారు. అయితే జగిత్యాల జిల్లాలో పౌరసరఫరాల శాఖ అధికారులు ఆ నిబంధనలను పూర్తిగా పట్టించుకోకుండా, కొందరు మిల్లర్లకు ఎటువంటి గ్యారెంటీ లేకుండానే వడ్ల కేటాయింపులు ఎలా చేస్తారని మండిపడ్డారు. ఈ చర్య వల్ల ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం సంభవించిందని, అధికారుల నిర్లక్ష్యం స్పష్టమైందని ఆయన ఆరోపించారు. కోరుట్ల పట్టణంలోని 'ఫ్రెండ్లీ ప్రెస్‌క్లబ్'లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘ రాష్ట్ర నాయకుడు ఆకుల రంజిత్ మాట్లాడారు. రైస్ మిల్లర్లకు వడ్ల కేటాయింపులు పారదర్శకంగా జరగాలి.. కానీ, జిల్లాలో అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై GO No.27ను తుంగలో తొక్కారన్నారు. బ్యాంక్ గ్యారెంటీలు లేకుండా వడ్లు ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల నష్టం -బాధ్యులపై చర్యలు కోరుతూ డిమాండ్ ఈ అక్రమాల వల్ల వడ్ల కొనుగోలు, రవాణా, సీ.ఎం.ఆర్. చెల్లింపుల్లో అవకతవకలు పెరిగి, రైతులు నష్టపోతున్నారని ఆకుల రంజిత్ ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ అధికారులు ఎంత వడ్లు కేటాయించారో, ఎన్ని మిల్లులకు గ్యారెంటీలు ఉన్నాయో వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతు సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభిస్తుందని హెచ్చరించారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి**

ఈ వ్యవహారంపై రైతు సంఘం ముఖ్యమంత్రికి, సంబంధితశాఖ మంత్రికి ఫిర్యాదు చేయనున్నామని ఆయన పేర్కొన్నారు. రైతుల డబ్బుతో మిల్లర్లు, అధికారులు లాభపడుతున్నారు. దీనిపై స్పెషల్ ఆడిట్ కమిటీతో విచారణ జరపాలని ఆకుల రంజిత్ పేర్కొన్నారు. రైతుల న్యాయం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆకుల రంజిత్ హెచ్చరించారు.

# ఇంటి నంబర్ మార్పులో మోసం

**జిల్లా కలెక్టర్‌కు యువకుడి ఫిర్యాదు**

- **మోహన్‌రావుపేట గ్రామంలో కారోబార్ పేరుతో నకిలీ రసీదు సృష్టి**
- **32 వేల తీసుకుని ఇంటి యజమాన్యం మార్చారని ఆరోపణ**

**నేటి సాక్షి - కోరుట్ల :** కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామంలో ఇంటి యజమాన్యం రికార్డుల మార్పు పేరుతో పెద్ద ఎత్తున మోసం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామానికి చెందిన అరికుప్పల.సాయిలు తన కుటుంబానికి చెందిన ఇంటి నంబర్ (1-49) పై నకిలీ రిజిస్ట్రేషన్ జరిగిందని కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు.

**ఆన్‌లైన్‌లో పేరుమార్పు రసీదు సృష్టి**

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆ ఇంటి యజమానిగా వాస్తవానికి అరికుప్పల రాములు పేరు ఉండగా, ఉప్పునూటి స్వప్న అనే మహిళ పేరుతో ఇంటి రికార్డులలౌ రంగు రాజేష్ అనే గ్రామ కారోబార్ అనే వ్యక్తి నకిలీ రసీదు సృష్టించాడని ఆరోపించారు.

ఈ క్రమంలో ₹.32,000 రూపాయలు తీసుకుని రసీదును తయారు చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. 'మా నాన్నకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఇంటి రికార్డులు మార్చడం నేరమ'ని సాయిలు తెలిపారు.

**నేను దుబాయ్ వెళ్తున్నా.. నన్ను ఎవరూ ఏం చేయలేర'ని బెదిరింపు**

ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, రంగు రాజేష్ అనే కారోబార్ 'నేను దుబాయ్ వెళ్తున్నా.. ఇప్పుడు నన్నెవ్వరూ ఏం చేయలేరు' అంటూ బెదిరిస్తున్నారంటూ సాయిలు కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పత్రాలు, ఆన్‌లైన్ రసీదుల కాపీలు కూడా కలెక్టర్‌కు సమర్పించినట్లు తెలిపారు. 'మా ఇంటి నంబర్ దుర్వినియోగం జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు.. గ్రామంలో ఇలాంటి మోసాలను అరికట్టాల'ని అరికుప్పల సాయిలు కలెక్టర్‌ను కోరారు. మోహన్ రావు పేట గ్రామంలో ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'కారోబార్ రంగు రాజేష్ తోపాటు పంచాయతీ అధికారులపై విచారణ జరిపి, అసలు యజమానికి న్యాయం చేయాల'ని గ్రామస్థులు డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఈ ఫిర్యాదును స్వీకరించి సంబంధిత అధికారుల ద్వారా దర్యాప్తు జరపనున్నట్లు సమాచారం.

# అందేశ్రీ మరణం తీరని లోటు

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూపునార్ రమేష్**

**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూపునార్ రమేష్ అందేశ్రీ మరణం తెలంగాణ కి తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రూపునార్ రమేష్ అన్నారు జిల్లా కేంద్రం లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో అందేశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సహజకవి అందెశ్రీ. మట్టి వాసనలో నుంచి అక్షరాలను పుట్టించిన ప్రజా కవి ఆయన. మాయమైపోతున్నడమ్మా.. పాటతో మనసున్న మనుషుల కోసం వెతికాడు. మనుషులతో కిక్కిరిసిపోయిన ఈ ప్రపంచంలో ఒకే ఒక్క మంచి మనిషి కోసం ఎంతగానో తపించిపోయాడు. మనిషిలోని మానవత్వం కోసం ఆవేదనతో మాయమైపోతున్నడమ్మా పాట రాశాడని అన్నారు జయ జయహే తెలంగాణ అని తెలంగాణ చేరితని ప్రపంచానికి తెలిపిన అందేశ్రీ ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదాన్నారు ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నాయకులు కోట వెంకన్న, వైరాగడే మారుతీ పటేల్, ఆవిడపు ప్రణయ్, సిరికొండ సాయి కృష్ణ, శెండే నాందేవ్, నీకోడే హనుమంతు తదితరులు ఉన్నారు




# సీసీఐ నిబంధనలను సడలించి పత్తిని కొనుగోలు చేయాలి

- **సీసీఐ నిబంధనలను సడలించి , కిసాన్ కాపాస్ యాప్ ని రద్దుచేసి, తేమ పరీక్ష లేకుండా ఎకరం పట్టాకు 12 క్వింటల్లా పత్తిని కొనుగోలు చేయాలి**



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్ :** జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతు సంగం అధ్యక్షులు మారుతీ పటేల్ బీసీ యువజన సంగం అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ లిసీసీఐ నిబంధనలను సడలించి , కిసాన్ కాపాస్ యాప్ ని రద్దుచేసి, తేమ పరీక్ష లేకుండా ఎకరం పట్టాకు 12 క్వింటల్లా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కి రైతు సంగం అధ్యక్షులు మారుతీ పటేల్ బీసీ యువజన సంగం అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దాదాపుగా మన జిల్లాలో వ్యవసాయం చేసే రైతులందరూ ఎక్కువ శాతం పత్తి పంట నే పండిస్తారు ఎండనకా వాననక వ్యవసాయం చేసే రైతులకు ఈసారి వాతావరణ దుష్ప్రభావం దండిగానే పడింది ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తి చెట్లకు ఖాతా,పూత విపరీతంగా రాలిపోయి పంట కేవలం 20%నుండి 30 % మాత్రమే దిగుబడి వచ్చేలా ఉంది దీంతో రైతులకు కనీస పెట్టుబడి డబ్బులు కూడా వచ్చేలా లేవు కౌలు రైతుల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉంది అయితే సీసీఐ నిబంధనలలో ఈ సంవత్సరం ఎకరం పట్టాకు కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించారు